RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 362 | రంగారెడ్డి | సంపాదకులు : ఏటె. పురుషోత్తం | 21 శుక్రవారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌పై కఠిన చర్యలు

## సినీతారలు, ఇన్‌ఫ్లూయెన్సర్లపై కేసులు



హైదరాబాద్ / నగరనిజం: కుటుంబాలను ఛిద్రం చేస్తూ, అమాయకుల జీవితాలను నాశనం చేస్తున్న బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించిన వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. తాజాగా, పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో 11 మంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కేసులు నమోదయ్యాయి. గురువారం, మియాపూర్ పోలీసులు మరో 6 మంది సినీనటులు, 19 మంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కేసు నమోదు చేశారు.

### ఎవరెవరి పేర్లు ఉన్నాయంటే?

ఈ కేసులో ప్రముఖ నటులు ప్రకాశ్‌రాజ్, దగ్గుబాటి రాణా, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ లతో పాటు అనన్య నాగళ్ల, సిరిహనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహపఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్ ఖాన్, విష్ణు ప్రియ, హర్షసాయి, సన్నియాదవ్, శ్యామల, టేస్టీతేజ, రీతు చౌదరి, సుప్రితలపై కేసులు నమోదయ్యాయి. వీరిపై బీఎన్ఎస్ 318(4), 112ఆర్/డబ్ల్యూ, 49 బీఎన్ఎస్, 3,3(ఎ), 4టీస్‌జీఏ, 66-డీ ఐటీఏ-2000-2008 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.

### విజయ్ దేవరకొండ టీమ్ స్పందన

ఈ వ్యవహారంపై విజయ్ దేవరకొండ టీమ్ స్పందించింది. ఆయన స్కిల్ బేస్డ్ గేమ్స్‌కు మాత్రమే ప్రచారం చేశారని, చట్టబద్ధంగా అనుమతి పొందిన సంస్థలకు మాత్రమే బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారని స్పష్టం చేసింది. ఏ 23 అనే సంస్థకు ఆయన బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేసిన ఒప్పందం గతేడాది ముగిసిందని వివరించారు.

### ప్రకాశ్‌రాజ్ వివరణ

ప్రకాశ్‌రాజ్ తన ఎక్స్ ఖాతాలో వీడియో పోస్ట్ చేస్తూ, 9ఏండ్ల క్రితం ఓ యాడ్ చేశానని, కానీ అది తప్పని గుర్తించి ఆ సంస్థతో సంబంధాలు తెంచుకున్నానని తెలిపారు. 2021లో తన యాడ్‌ను మరో సంస్థకు విక్రయించారని, దీనిపై తానే లీగల్ నోటీసులు పంపానని పేర్కొన్నారు.

### రానా టీమ్ వివరణ

దగ్గుబాటి రానా టీమ్ ప్రకటన విడుదల చేస్తూ, ఆయన నైపుణ్యం ఆధారిత గేమ్‌లను మాత్రమే ప్రమోట్ చేశారని, 2017లో ఒప్పందం ముగిసిందని పేర్కొంది. సుప్రీంకోర్టు గేమింగ్ యాప్స్‌కు ఇచ్చిన అనుమతి మేరకు ఆయన వ్యవహరించారని తెలిపారు.

### పోలీసుల విచారణ కొత్త వివరాలు వెలుగులోకి

ఇటీవల, యాంకర్ విష్ణుప్రియ, నటి రీతు చౌదరి పోలీసుల విచారణకు హాజరయ్యారు. విష్ణుప్రియ 15 బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిందని ఒప్పుకుని, ఒక్కో వీడియోకు రూ.90,000 తీసుకున్నట్లు తెలిపారు. విచారణలో, మరింత సమాచారం రాబట్టేందుకు ఆమె ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

### మెట్రోలో బెట్టింగ్ యాప్స్ ప్రకటనలు దుమారం

హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాప్‌ల యాడ్స్ కనిపించడం ప్రయాణికులు, నెటిజన్ల ఆగ్రహానికి కారణమైంది. సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి దీనిపై స్పందిస్తూ, అన్ని బెట్టింగ్ యాప్‌ల యాడ్స్ తక్షణమే తొలగించాలని ఆదేశించారు.

### మొత్తం మీద..

బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌పై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. విచారణలో కొత్త కొత్త విషయాలు బయటకు వస్తుండగా, బెట్టింగ్ యాప్‌ల ద్వారా నగదుల లావాదేవీలు, ప్రమోషన్స్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తుకు సిద్ధమవుతోంది. సినీతారలు, ఇన్‌ఫ్లూయెన్సర్ల ప్రమోషన్‌లకు గల కారణాలు, వారి లావాదేవీలను పరిశీలిస్తున్న అధికారులు మరింత సమాచారం అందించనున్నట్లు తెలుస్తోంది.

# ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ




హైదరాబాద్ / నగరనిజం: తెలంగాణ రాష్ట్రంలో "ప్రజా ప్రభుత్వం కొలువుల పండుగ" కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ వ్యవహారాల శాఖల్లో కారుణ్య, ఇతర నియామకాల కింద 922 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దశాబ్ద కాలం అవకాశాల కోసం ఎదురుచూసిన మీ కల నెరవేరుతోంది. ఇది జీవితకాలం గుర్తుండిపోయే సందర్భం. తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములయ్యే అవకాశం వచ్చింది" అని అభ్యర్థులను ఉద్దేశించి అన్నారు.

### గత ప్రభుత్వం నిర్లక్ష్యం కొత్త ప్రభుత్వంలో వేగంగా నియామకాలు

గత ప్రభుత్వ హయాంలో 2015 నుంచి కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల చాలా మంది ఖాళీగా ఉండిపోయారని, ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి ఏడాదిలోనే 57,924 ఉద్యోగాలను భర్తీ చేసి దేశానికి తెలంగాణ మోడల్‌గా నిలిచిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### అధికారులు, ప్రజాప్రతినిధుల హాజరులిలి

ఈ కార్యక్రమంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు, ఎస్. వేణుగోపాలా చారి, పలువురు ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.

### కొత్త ఉద్యోగులకు సీఎం హితవు

ఉద్యోగంలో నిబద్ధతతో ఉండడం, టెంపర్మెంట్ కోల్పోకపోవడం ముఖ్యమని, ఉద్యోగాల్లో చేరినవారంతా తెలంగాణ పురోగతికి కృషి చేయాలని సీఎం సూచించారు.



# భవన నిర్మాణ అనుమతుల కోసం బిల్డ్‌నౌ పోర్టల్ ఆవిష్కరణ




హైదరాబాద్ / నగరనిజం : గత పదేళ్లలో నిర్లక్ష్యంగా చేపట్టిన పాలన వల్ల ఏర్పడ్డ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు పారదర్శక పరిపాలన లక్ష్యంగా "తెలంగాణ మోడల్" అందించేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. మున్సిపల్ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల కోసం రూపొందించిన లిలిబిల్డ్‌నౌ పోర్టల్‌లిలిను ముఖ్యమంత్రి రవీంద్రభారతిలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆవిష్కరించారు. అనంతరం, నగరంలో ఇంటి నిర్మాణానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసిన ముగ్గురికి అనుమతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "భవన అనుమతుల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, సమర్థంగా ఉండేలా బిల్డ్‌నౌలిలి పోర్టల్‌ను రూపొందించాం. ముందుగా మాన్యువల్ విధానంలో అనేక అవకతవకలు, అక్రమాలకు అవకాశం ఉండేది. అయితే ఇప్పుడు అందరికీ సమానంగా, వేగవంతంగా సేవలు అందించాలన్న లక్ష్యంతో ఈ పోర్టల్‌ను ప్రారంభించాం" అని తెలిపారు. "కొంతమందికి ఆన్‌లైన్ విధానం కారణంగా అసౌకర్యం కలిగినప్పటికీ, ఇది సమాజానికి మేలు చేసే సంస్కరణ. పేద, ధనిక అనే తేడా లేకుండా అందరూ బిల్డ్‌నౌ ద్వారా అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందే. పూర్తి పారదర్శకత కోసమే ఈ యాప్ తీసుకువచ్చాం" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం

## సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు

హైదరాబాద్ / నగరనిజం : రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం ఎ. రేవంత్ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలంటే లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించాలని సందేశంలో పేర్కొన్నారు.



నగరనిజం

21 శుక్రవారం,మార్చి,2025

# పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- పరీక్ష కేంద్రంలోకి ఫోన్ అనుమతి లేదు
- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- పరీక్ష రోజుల్లో అధికారులు సెలవులు పెట్టరాదు
- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20 నగరం నిజం : వికారాబాద్ జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేసామని , ఎటువంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా అత్యంత జాగ్రత్తగా ఈ పరీక్షలను నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా పరీక్షా కేంద్రంలోనికి సెల్ ఫోను అనుమతించకూడదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారము కలెక్టరేట్ కార్యాలయం కలెక్టర్ చాంబర్ నుండి జిల్లాలోని తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, 10వ తరగతి పరీక్షా కేంద్రాల చీఫ్ సూపర్డెంట్ లు,ఇన్విజిలేటర్ లు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లైయి స్క్వార్డ్ ,పోలీస్ స్టేషన్ కస్టోడియన్ లకు జూమ్ మీటింగ్ ద్వార పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలని, సమీపంలో గల జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి, విద్యార్థులను పూర్తిగా తనిఖీ చేశాకే లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరూ కూడా మొబైల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ ను తీసుకొని రావడానికి వీల్లేదని , పరీక్షలు జరిగినన్ని రోజులు ఎలాంటి సెలవులో వెళ్లరాదని , పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ జూమ్ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, విద్యా శాఖాదికారి రేణుకాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు



- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20 నగర నిజం : తెలంగాణలో ఎస్సి, ఎస్టి, బిసి. మైనార్టీ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ , తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "రాజీవ్ యువ వికాసం పథకం" ప్రకటించిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం క్రింద షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మరియు అల్పా సంక్యాక వర్గాల కులాల కు సంబంధించి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించిందని తెలిపారు. కావున అర్హత, ఆసక్తి కల వారు ఆన్ లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చును. అర్హత ప్రమాణాలు, పథకాలు, ఇతర వివరములకు వెబ్ సైటు నందు పొందుపరచబడినవి. ఈ నమోదు ప్రక్రియ తేదీ: 18.03.2025 నుండి తేది: 05.04.2025 వరకు అందుబాటులో వుంటుందని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ఎస్సీ , ఎస్టి, బి సి, మరియు మైనార్టీ కార్పొరేషన్ అధికారులను వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు సంప్రదించగలరు.

# సాగునీరు లేక ఎండిపోతున్న వరి పంట



- గొర్రెలు మేస్తున్న దృశ్యం

నారాయణపేట, మార్చి 20, (నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని కొండ్రోని పల్లి గ్రామానికి చెందిన రైతు గొల్ల మాధవులు తన సొంత పొలం రెండు ఎకరాలలో వరి పంట సాగు చేశారు. సకాలంలో సాగునీరు అందకపోవడం పట్ల ఎండిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కోయిల్ సాగర్ సాగర్ ప్రాజెక్టు క్రింద ఉన్న గ్రామాలకు సకాలంలో సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరి పంట సాగు కోసం అప్పులు చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు వరి పంట చేతికి రాక ఎండిపోతుండడంతో గొర్రెలు కు వరి పంట రైతు వివరించారు. ఎండిపోయిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందేలా చూడాలని రైతు యాదవులు ప్రభుత్వాన్ని కోరారు.

# శ్రీవాణి పాఠశాలలో విద్యార్థులకు రక్త పరీక్షలు




నారాయణపేట,మార్చి 20, (నగరనిజం):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని శ్రీవాణి ఉన్నత పాఠశాలలో భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ప్రాంత్ చేపట్టిన ఎనీమియా ముక్త్ భారత్ ప్రోగ్రామ్ లో భాగంగా మరికల్ శ్రీవాణి హై స్కూల్ లో విద్యార్థులకు ఉపాధ్యాయులకు హెచ్ బి హిమోగ్లోబిన్ శాతం పరీక్షలు చేయడం జరిగింది. హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్న విద్యార్తులకు ఐరన్ టాబ్లెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ వినీతమ్మ, కరెస్పాండంట్ పూర్ణిమ వెంకటేశ్వర శర్మ, భారత్ వికాస్ పరిషత్ తెలంగాణ ప్రాంత్ ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేశ్ పాల్గొనడం జరిగింది .

# మరికల్ మండల తాసిల్దార్‌కు వినతి



నారాయణపేట,మార్చి 20, ( నగర నిజం): నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని ఎలిగండ్ల గ్రామానికి చెందిన బాలయ్య అనే రైతుకు సంబంధించిన భూమి లాక్కోవడంతో మనస్థాపన గురిచెంది మృతి చెందడం జరిగిందని గురువారం మరికల్ మండల తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎలిగండ్ల గ్రామ రైతులు వెంకట్ రాములు గౌడ్, నర్సింలు, సురేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎలగండ్ల గ్రామంలో ప్రభుత్వ గోదం ఏర్పాటు కోసం గ్రామంలో గల ప్రభుత్వ భూమి 91/ 13 గల ఇవ్వడం జరిగిందని ఎలగండ్ల గ్రామ రైతులు తెలిపారు. అట్టి భూమిలో గోదం ఏర్పాటు కోసం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ గ్రామ ఉపసర్పంచ్, మాజీ ఎంపీటీసీల సమక్షంలో మండల గిద్దవరితో చర్చించి రైతు బాలయ్య తో సంతకం చేసుకోవడం జరిగిందన్నారు. బాలయ్యకు భూమి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ సకాలంలో భూమి ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురై మరణించడం జరిగిందని ఎలుగండ్ల గ్రామస్తులు తాసిల్దార్ కు వివరించారు. మృతి చెందిన బాలయ్యకు భార్య తో పాటు ముగ్గురు కూతుర్లు ఉన్నారని రైతులు వివరించారు. మృతి చెందిన బాలయ్య కుటుంబానికి ప్రభుత్వపరంగా భూమి చూయించి న్యాయం చేయాలని ఎలుగండ్ల గ్రామస్తులు కోరారు. మండల తాసిల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ బాలయ్య కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఎలుగండ్ల గ్రామ రైతులు కురుమన్న మల్లేష్ బాబు కిషన్, మాజీ ఎంపిటిసి ఓబులేష్, మారుతి, బాలప్ప, చెన్నయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత బెట్టింగ్ వ్యసనాన్ని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలి



నారాయణపేట,మార్చి 20, ( నగర నిజం): యువత బెట్టింగ్ వ్యసనాన్ని నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని మరికల్ యువకమండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి అన్నారు మరికల్ యువకమండలి ఆధ్వర్యంలో ఎస్సై రాములకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మరికల్ మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రస్తుతం కొనసాగుతున్న ఐపీఎల్ సీజన్ సందర్భంగా చాలామంది యువకులు క్రికెట్ బెట్టింగ్‌లో మునిగిపోయారని, యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఈ బెట్టింగ్ వ్యసనం కారణంగా పేద కుటుంబాల వారు ఆర్థికంగా నష్టపోతున్నారు. కొంతమంది అప్పుల పాలై కుటుంబ సమైక్యతను కోల్పోతున్నారు. ఇటీవల కాలంలో, క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల ద్వారా కూడా యువత పెద్ద సంఖ్యలో బెట్టింగ్‌కు ఆకర్షితులవుతున్నారు. వీటిని ఉపయోగించి, చాలామంది తమ సంపాదనను కోల్పోతున్నారు. ఈ బెట్టింగ్ యాప్‌లను నియంత్రించేందుకు, వీటిపై నిఘా పెట్టి, సంబంధిత అధికారుల సహాయంతో వాటిని నిరోధించే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పరిస్థితిని నియంత్రించడానికి గ్రామంలోని ప్రధాన కూడళ్లు, టిఫిన్ సెంటర్లు, ఇంటర్నెట్ కేఫేలు, ఇతర ప్రదేశాలలో బెట్టింగ్ జరిగే అవకాశాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, అలాగే యువతలో అవగాహన కలిగించేందుకు మీ ఆధ్వర్యంలో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించగలర ఆయన కోరారు. ఈ సమస్యను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటారని ఎస్సై రాములు వివరించారు.

# 24న మరికల్ తైబజారు బహిరంగ వేలం పాట

- మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి



నారాయణపేట,మార్చి 20, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మరికల్ గ్రామ పంచాయతీకి సంబంధించిన తైబజార్ బజార్ వేలం పాటను ఈనెల 24న సోమవారం ఉదయం 11 గంటలకు మరికల్ గ్రామపంచాయతీ ఆవరణలో మరికల్ గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను తైబజారు వేలంపాట నిర్వహించబడుతుంది. కాబట్టి ఆసక్తి గలవారు ఇట్టి వేలం పాటలో పాల్గొనలని ఆయన కోరారు.

# నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్
- కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి
- ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి



నారాయణపేట,మార్చి 20, ( నగర నిజం):నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని లిజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ , కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు. కోస్గి పట్టణ కేంద్రంలో వైర్లెస్ సీసీ కెమెరాలను శ్రీ సాయి కన్స్ట్రక్షన్స్ ఎండి. ప్రదీప్ రెడ్డి సహకారంతో 10 లక్షల రూపాయలతో 18 అధునాతన వైర్లెస్ సీసీ కెమెరాలను కోస్గి టౌన్ ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ , కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నాయకులు శ్రీ ఎనుముల తిరుపతిరెడ్డి లు కలిసి కోస్గి పోలీస్ స్టేషన్లో వైర్లెస్ సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని లిజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను ఎస్పీ కోరారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చిన తెలుస్తుందని, ఎక్కడ ఎలాంటి అలజడి జరిగిన వెంటనే పోలీసులు చేరుకుని నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సిసి కెమెరాలకు జిపిఎస్ కనెక్ట్ చేయడం వల్ల కోస్గి నుండి జిల్లా కమాండ్ కంట్రోల్ కు మరియు హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేసి వీక్షించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నేరాలు నియంత్రించవచ్చని తద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని, సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. పట్టణ, మండల, అన్ని గ్రామాల ప్రజలు, వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం మరియు అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన సమయంలో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు శ్రీ ఎనుముల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతోపాటు ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, వ్యాపారస్తులను భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు వ్యాపారస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పోలీసుల సహకారంతో కోస్గి మద్దూర్ లో కాకుండా కొడంగల్ నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముంటుందని తెలిపారు. జిల్లాలో నేరాలు నిర్మూలించడానికి, ఎలాంటి అల్లర్లు జరగిన సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితులను అరెస్టు చేయడం జరుగుతుందని కోస్గి నుండి కాకుండా హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ నుండి వీక్షించడం జరుగుతుంది అని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కోస్గి పట్టణంలో అధునాతన వైర్లెస్ సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన శ్రీ సాయి కన్స్ట్రక్షన్ ఎండి ప్రదీప్ రెడ్డి ని అభినందించి వారి అనుచరుడు విశ్వనాథ్ రెడ్డిని ఎస్పీ గారు, తిరుపతి రెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది. వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాడ చైర్మన్ వెంకట రెడ్డి గారు, డీఎస్పీ ఎన్ లింగయ్య, కోస్గి సిఐ ఏ సైదులు, గ్రంథాలయ చైర్మన్ వర్ల విజయ్ కుమార్, కోస్గి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి, శ్రీ సాయి కన్స్ట్రక్షన్ మేనేజ్మెంట్ విశ్వనాథ్ రెడ్డి, మద్దూర్ ఎస్సై విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతాం

## - బీజేపీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్-

- శంషాబాద్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం సహా పార్టీ సీనియర్ నేతలు
- స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఉప ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతామని ప్రకటించిన రాజ్ భూపాల్ గౌడ్
- సీనియర్లందరినీ కలుపుకొని జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తామని ప్రకటన






రాజేంద్రనగర్, మార్చి 20(నగరనిజం ప్రతినిధి):రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఉప ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ సత్తా చాటుతామని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ విశ్వాసం ప్రకటించారు. సీనియర్లు జూనియర్లు అందరినీ కలుపుకుపోతూ రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీని పటిష్టవంతంగా తయారు చేస్తామని ప్రకటించారు. భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా రూరల్ అధ్యక్షుడిగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను గురువారం నాడు శంషాబాద్ పరిధిలోని ఊటుపల్లి వద్ద ఆ పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం, పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేతలు కొమురయ్య, కొనమొల్ల దేవేందర్, జయానంద రెడ్డి అలియాస్ చిన్న, కొత్త శ్రీధర్ రెడ్డి, కొప్పుల ప్రశాంత్, కొండా ప్రవీణ్ గౌడ్ (మాజీ కౌన్సిలర్), కొండా పరమేష్ గౌడ్, విజయ భాస్కర్ రెడ్డి, ఎస్.ఎస్ రవి, పి.జాన్,దామోదర్ గౌడ్ అలియాస్ చంటి సహా జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన ఆ పార్టీ నేతలు కార్యకర్తలు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందించారు. శాలువా కప్పి, కిరీటాలు పెట్టి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన రాజ్ భూపాల్ గౌడ్.... తన పై ఎంతో నమ్మకం ఉంచి పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు గాను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మరో కేంద్రమంత్రి బండి సంజయ్, బీజేపీ జాతీయ నేత డాక్టర్ లక్ష్మణ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితర నేతలకు ఆయన కృతజ్ఞతలు చెప్పారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతలతో రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సీనియర్లు, జూనియర్లు అందరినీ కలుపుకుపోతూ జిల్లాలో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చి దిద్దుతామని ప్రకటించారు. మరోవైపు త్వరలోనే జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు ఉప ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ సత్తా ఏమిటో చూపిస్తామని రాజ్ భూపాల్ గౌడ్ విశ్వాసం ప్రకటించారు. అదేవిధంగా పార్టీలో తటస్థంగా ఉన్న నాయకులందరినీ కలుపుకుపోతామని వెల్లడించారు. పార్టీలో అసంతృప్తికి ఆస్కారం లేకుండా నాయకులందరినీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి పార్టీని విజయ తీరాల వైపు నడిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఇప్పటికే భారతీయ జనతా పార్టీ ఎంతో పటిష్టవంతంగా ఉందని రాజ్ భూపాల్ గౌడ్ పేర్కొన్నారు.

# 10వ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్

- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20 నగర నిజం: వికారాబాద్ జిల్లాలో నేటి నుండి ప్రారంభమవుతున్న 10వ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న జిల్లాలోని విద్యార్థులందరికీ జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్షా కేంద్రాల వద్ద ఎవరూ గుంపులు గుంపులుగా గుమిగూడి ఉండకూడదు, పరీక్షా కేంద్రాలోపలికి సెల్ ఫోన్ తీసుకెళ్లడానికి ఎవరికీ అనుమతి లేదు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో ఉన్న జిరాక్స్ కేంద్రాలు పరీక్షా సమయంలో మూసివేయాలి . ఎవరైనా పరీక్షా కేంద్రాల దగ్గర చట్టవిరుద్ధమైన పనులు చేస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఎస్పీ విద్యార్థుల గురించి మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని, విద్యార్థులందరూ సమయపాలన పాటిస్తూ ముందుగానే పరీక్షా కేంద్రాన్ని చేరుకోవాలని, ఎక్కడ ఎవరికైనా ట్రాఫిక్ ఇబ్బందులు కలిగితే డయల్ 100కి కాల్ చేసి పోలీసు అధికారులకు తెలియజేయాలని ఎస్పీతెలిపారు.

# రాజ్ భూపాల్ గౌడ్‌ను ఘనంగా సన్మానించిన కొండా పరమేష్ గౌడ

- జిల్లా నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపిన కొండా సహా పలువురు తొండుపల్లి, ఊటుపల్లి బీజేపీ నేతలు, కార్యకర్తలు







రాజేంద్రనగర్, మార్చి 20(నగరనిజం ప్రతినిధి):భారతీయ జనతా పార్టీకి రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షుడిగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను ఆ పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ మేరకు గురువారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఊటుపల్లి వద్ద కొండా పరమేష్ గౌడ్ తో పాటు ఆ పార్టీ నేతలు దామోదర్ గౌడ్, రఘు గౌడ్ తదితర నేతలు పార్టీ జిల్లా నూతన అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు శాలువా కప్పి, తలపై కిరీటం పెట్టి ఘనంగా సన్మానించారు.శంషాబాద్ ప్రాంతానికి చెందిన బీజేపీ సీనియర్ నేత రాజ్ భూపాల్ ను పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమించడం పట్ల కొండా పరమేష్ గౌడ్ ఆనందం వ్యక్తం చేశారు. రాజ్ భూపాల్ గౌడ్ సారధ్యంలో రంగారెడ్డి జిల్లాలో భారతీయ జనతా పార్టీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవించడం ఖాయమని ఆయన విశ్వాసం ప్రకటించారు. బడుగు బలహీన వర్గాలకు చెందిన యువ నాయకుడిని పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు కొండా పరమేష్ గౌడ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తో పాటు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు చెప్పారు.

# మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ




ఇబ్రహీంపట్నం, మార్చి 20 ( నగరనిజం ) : భగత్ సింగ్, రాజుగురు, సుఖ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 22న నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు బోడ వంశీ అన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం పాషా,నరహరి స్మారక కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భగత్ సింగ్ స్మారక ఉత్సవాల సందర్భంగా ఎస్ఎఫ్ఐ – డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరికంబానికి తమ ప్రాణాలను తునప్రాయంగా దేశం కోసం అర్పించిన మహనీయులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవులు అని అన్నారు. నేటి విద్యార్థి యువత స్వాతంత్ర్య ఉద్యమ పోరాట స్ఫూర్తితో తమ హక్కుల కోసం గళం వినిపించాలన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా కావాలని కోరారు. అందులో భాగంగా ఈనెల 22 న శనివారం పాషా,నరహరి స్మారక కేంద్రంలో నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ ఉపాధ్యక్షులు మద్దెల శ్రీకాంత్, నాయకులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచేయి చూపిన ప్రభుత్వం

- ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కంబాలపల్లి విప్లవ్ కుమార్



ఇబ్రహీంపట్నం, మార్చి 20 ( నగరనిజం ) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి మొండిచేయి చూపించిందని ఎస్ఎఫ్ఐ యాచారం మండల అధ్యక్షులు కంబాలపల్లి విప్లవ్ కుమార్ అన్నారు. విద్యారంగానికి కేవలం 7.57 శాతం మాత్రమే కేటాయించిందన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... కొటారి కమిషన్ ప్రకారం విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి, నేడు రాష్ట్ర బడ్జెట్లో 7.57 శాతం మాత్రమే కేటాయించిందని అన్నారు. ఇది ఏ మాత్రం విద్యారంగానికి సరిపోదన్నారు. గత బడ్జెట్లో విద్యారంగానికి రూ. 24,108 కోట్లు కేటాయించారని, బడ్జెట్లో పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ఊసే లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సంక్షేమ హాస్టల్ కు సంబంధించిన మరమ్మత్తులకు బడ్జెట్లో కేటాయింపులు లేవని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులందరినీ చైతన్యం చేసి, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# ప్రజా పాలనకు నిలువుటద్ధం రాష్ట్ర బడ్జెట్

- సమతూకంగా అభివృద్ధి, సంక్షేమం
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మార్చి 20 ( నగరనిజం ) : తెలంగాణ అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధిని సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజా పాలనకు నిలువుటద్ధంలా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అనేక సవాళ్ళను ఎదురుకుంటూ ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేసేలా 3,04,965 కోట్లతో బడ్జెట్ రూపొందించారని అన్నారు. రైతులకు మహిళలకు లబ్ది చేకూర్చే విధంగా యువతకు స్వయం ఉపాధి కల్పించేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని అన్నారు. ఆరు గ్యారంటీలు మరియు సంక్షేమ పథకాలకు లక్ష కోట్లకు పైన కేటాయించారని ఎస్సీ సంక్షేమం గ్రామీణభివృద్దికి పెద్దపీట వేస్తూ వ్యవసాయం పంచాయతీ రాజ్ శాఖకు విద్యా నీటి పారుదల శాఖలకు భారీగా నిధులు కేటాయించారని అన్నారు. ముఖ్యంగా దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని భావించి, యువతపై ప్రత్యేక దృష్టి సారించి ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ యువతకు ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకానికి అధిక నిధులు కేటాయించారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు దళిత, బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి మార్గ నిర్దేశనం చేసేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. అభివృద్ధి కొరకు అధిక నిధులు కేటాయించడం వల్ల ఈ బడ్జెట్ రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేస్తుందని ఆయన చెప్పారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద (144) సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

- పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్
- పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు



నారాయణపేట, మార్చి 20, ( నగర నిజం): పేట జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 04 వరకు (144) సెక్షన్ 163 యాక్ట్ –2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని మరియు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని లిజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. 7631 మంది విద్యార్థులకు జిల్లాలో 39 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మిసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా (144) సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు చేస్తున్నట్లు ఎస్పీ గారు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు కంగారుగా వెళ్ళవద్దు, సమయానికి బయలుదేరాలి, రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ కోరారు.

# ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ సాధకుడు పోరాట యోధుడు మాన్యులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి ఘనంగా పాలభిషేకం



కొల్లాపూర్ మార్చి 20 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)పాన్‌గల్ మండలఎమ్మార్పీఎస్ – దండోరా ఎం ఎస్ పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలోఎమ్మార్పీఎస్ – దండోరా ( మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు ఎస్ సి రిజర్వేషన్ల రూప వర్గీకరణ సభబే అని భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు మేరకు తెలంగాణ ప్రభుత్వం నిండు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఎస్ సి రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ అమరవీరులకు నివాళి అర్పిస్తూ మందకృష్ణ మాదిగ పోరాట పటిమను, ధీరత్వాన్ని, కీర్తిస్తూ తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ పానగల్ మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గరఅణగారిన వర్గాల వర్గాల ఆశాజ్యోతి వికలాంగుల భగవంతుడు, సబ్బండ వర్గాల అండ–దండ ఆపదలో నేనున్నానని అన్యాయం జరిగిన ప్రతి చోటుకు వెళ్లి న్యాయాన్ని అందించిన గొప్ప యోధుడు, పోరాటవీరుడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఎమ్మార్పీఎస్ )– దండోరా వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగ ఎమ్మార్పీఎస్ – దండోరా పాన్ గల్ మండలాధ్యక్షులు పేరుమాల రామకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిక్కపల్లి మాజీ సర్పంచ్ మాందాపురం నరసింహ మాదిగ ఎం ఎస్ పి వనపర్తి జిల్లా కన్వీనర్ గంధం లక్ష్మయ్య మాదిగ, మండల సీనియర్ నాయకులు ఆది స్వామి మాదిగ, దొండాయపల్లి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ చింతకుంట శాంతయ్య మాదిగ, ఆది గోపీచంద్ మాదిగ, బత్తిని రామకృష్ణ మాదిగ, ఆది ప్రభాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కన్వీనర్ గంధం లక్ష్మయ్య మాదిగ మరియు చిక్కపల్లి మాజీ సర్పంచ్ మాదాపురం నరసింహ మాదిగలు మాట్లాడుతూ.... రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవంగా చట్టబద్ధత కల్పించడం శుభ పరిణామం అని ఇది సామాజిక న్యాయానికి బాటలు వస్తుందని... ఈ వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదని కులాల్లోని ఇంకా బడికి.. గుడికి... నోచుకోని అభాగ్యులకు... భిక్షాటన చేస్తూ ఊరురూ తిరిగె.. సంచార జాతులకు బడి – గుడి అవకాశాలు కల్పిస్తుందని ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా %బాజ% రిజర్వేషన్ల వర్గీకరణ కరెక్టే అని నొక్కి చెప్పింది.... అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు గౌరవనీయులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి సారథంలోని తెలంగాణ ప్రభుత్వానికి... క్యాబినెట్ లోని ప్రతి ఒక్క మంత్రికి అందరూ ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు..అదేవిధంగా వర్గీకరణ పోరు 30 ఏళ్లు మాదిగలకు న్యాయం అందకుండా అన్యాయం జరిగిందని ఇది ఎవరు తీర్చలేని ఘోరమైన అన్యాయమని లిఇకముందు అలా జరగదని లోకి చెప్పారు అయితే తెలంగాణ ప్రభుత్వం మాది ఉపకులాలకు ఇంకా 2% రిజర్వేషన్ తక్కువ కేటాయించిందని దీని సరిదిద్దాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా దండోరా 30 సంవత్సరాల పోరాటానికి మద్దతుగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఉమ్మడి రాష్ట్ర సమాజానికి చేతులెత్తి నమస్కరిస్తున్నమని చెప్పారు.ప్రత్యేకించి గౌరవనీయులు పెద్దలు భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర దామోదరదాస్ మోడీ గారు హైదరాబాదులోని సికింద్రాబాద్ గ్రౌండ్ జరిగిన %వీశ్రూ% – దండోరా ధర్మ యుద్ధ మహాసభ లో తాను ఇచ్చిన మాట ప్రకారం భారత అత్యున్న న్యాయస్థానం సుప్రీంకోర్టులో భారత ప్రభుత్వం తరఫున సోలిసిటర్ జనరల్ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ న్యాయమైంది అని... తల్లిదండ్రుల ఆస్తి పిల్లలకు సమాన భాగాలుగా పంపకం చేసినట్టు అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్లు అన్ని వర్గాలకు సమానంగా జనాభా దామాషా ప్రకారం పంచుకోవడం తప్పు కాదని ...ఇందుకు భారత ప్రభుత్వం మద్దతిస్తుందని... సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు... దీనికి భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర దామోదర్ దాస్ మోడీ నేతృత్వంలోని భారత ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము... వాస్తవానికి నరేంద్ర మోడీ గారు సుప్రీంకోర్టులో మందకృష్ణ మాదిగకు అండగా నిలవకుంటే నేడు వర్గీకరణ జరిగేదే కాదు... పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారికి కుడి భుజం పోరాటంలో ఉద్యమ పోరాటంలో ప్రతి మలుపులో అండగా నిలిచినటువంటి... ఒకే తల్లికి పుట్టకున్నా... రక్తం పంచుకుని పుట్టకున్న... మంద కృష్ణ మాదిగ కోసం ప్రాణమిచ్చే ఆప్తమిత్రులు సోదరుడు... కేంద్ర మంత్రివర్యులు సికింద్రాబాద్ పార్లమెంటు సభ్యులు శ్రీ జి కిషన్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఎదురుగా తీర్మానం తీర్మానం స్వాగతిస్తున్నామని ఇది బీసీల ఆత్మగౌరవానికి సామాజిక న్యాయానికి బాటలు వేస్తుందని దీన్ని నిబద్ధతతో అమలుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దండోరా సీనియర్ నాయకులు వంగలి నాగరాజు మాదిగ పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది

- డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని ఆరోపిస్తున్న రోగులు
- సోమవారం ప్రజాదర్బార్ లో ఆసుపత్రి సిబ్బందిపై ఫిర్యాదు చేస్తా
- బిజెపి సీనియర్ నాయకులు వనంపల్లి శ్రవణ్








మహేశ్వరం మార్చ్ 20 (నగరనిజం) : మహేశ్వరం ప్రభుత్వాసుపత్రి వైద్యులు సమయపాలన పాటించడం లేదని మహేశ్వరం మండల్ బిజెపి నాయకులు వనంపల్లి శ్రవణ్ తీవ్ర ఆరోపణలు చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో పేరుకు మాత్రమే ముప్పై పడగల ఆసుపత్రి ఉందని దాంట్లో సిబ్బంది మాత్రం సమయపాలన పాటించకుండా రోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఉదయం పదకొండు గంటలు కావస్తున్న నైట్ డ్యూటీలో ఉన్న డాక్టర్ మాత్రమే రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని ఆయన అన్నారు. ఉదయం తొమ్మిది గంటలకు డ్యూటీకి రావాల్సిన డాక్టర్లు పదకొండు గంటలైనా పత్తా లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆసుపత్రి సిబ్బందిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ఎంతమంది డ్యూటీలో ఉన్నారో రిజిస్టర్ చూపించాలని పట్టుబడడంతో ఆసుపత్రి సిబ్బంది నిరాకరించారు. ఆస్పత్రి ఆవరణలో వైద్య సిబ్బంది సమయపాలన సూచిక బోర్డును సైతం రోగులకు కనిపించేలా ఏర్పాటు చేయాలని ఆసుపత్రి సూపరిండెంట్ అమీర్ సిద్దిక్ ను కోరడంతో, దీనికి ఆసుపత్రి సూపరిండెంట్ సానుకూలంగా స్పందించారు. ఆస్పత్రిలోకి గాయాలతో వచ్చిన రోగులకు వాచ్మెన్ తో కుట్లు వేయిస్తున్నారని శ్రవణ్ ఆరోపణలుచేయడంతో ఆస్పత్రి సిబ్బంది మాత్రం వాచ్మెన్ లకు ట్రైనింగ్ ఇచ్చాకే కుట్లు వేయిస్తున్నామని చెప్పడం గమనార్హం అని ఆయన అన్నారు,,,ఇకనైనా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తీరు మార్చుకోకపోతే ఆసుపత్రి సిబ్బందిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

నగరనిజం

అక్షరనిజం నగరనిజం

21 శుక్రవారం,మార్చి,2025

# పది పరీక్షలకు సర్వం సిద్ధం: డీఈవో ఏ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా మార్చి జిల్లాలో నేటి నుంచి ప్రారంభంకానున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధమైందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. 21వ శుక్రవారం నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణ, కేంద్రాల్లో వసతుల కల్పన తదితర అంశాలను నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ.రమేష్ కుమార్ గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నిర్మల విద్యాలయంలో ఏర్పాట్లను డిఇఓ రమేష్ కుమార్ పర్యవేక్షించారు.

**● ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ...**

నేటినుండి ప్రారంభంకానున్న పదో తరగతి పరీక్షలకుపకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలో పది పరీక్షల కోసం 60 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా కేంద్రాల్లో 10,553 మంది రెగ్యులర్ విద్యార్థులతో పాటుగా 45 మంది విద్యార్థులు ప్రైవేట్ గా పరీక్షలకు హాజరు కానున్నారు. ఇప్పటికే జిల్లాకు వచ్చిన పరీక్ష పత్రాలను 18 పోలీస్ స్టేషన్లలో భద్రపరిచారు. పరీక్ష నిర్వహణ కోసం 650 మంది సిబ్బందిని కేటాయించామని, 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దించామని, నేటి శుక్రవారం నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగే పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉంటాయని చెప్పారు.అయితే భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం పేపర్లను ఈ ఏడాది వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తున్నారు. ఈ రెండు పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తారు. ఓఎంఆర్ పత్రం పై ముద్రించిన వ్యక్తిగత వివరాలను విద్యార్థులు పరిశీలించాలి. సరిగా లేకపోతే ఇన్విజిలేటర్ కు తెలియజేయాలి. ఓఎంఆర్ పత్రం పై ఉన్న గడిలో ఆన్సర్ బుక్ లెట్ సీరియల్ నంబర్ తప్పనిసరిగా రాయాలి. ప్రశ్నాపత్రం ఇవ్వగానే ప్రతి పేజీ పైన హాల్ టికెట్ నెంబర్ రాయాలి. ఆన్సర్ బుక్ లెట్ పై మాత్రం హాల్ టికెట్ నెంబర్, పేరు రాయరాదు. సంతకం చేయరాదు.ప్రశ్న పత్రం పై క్యూ ఆర్ కోడ్ ఉంటుందని ఆయన తెలిపారు. పదో తరగతి ప్రశ్నపత్రం పై ఈసారి క్యూఆర్ కోడ్ తోపాటు ఒక సీరియల్ నంబరును ప్రతి పేజీపైనా ముద్రిస్తున్నారు. ఎక్కడైనా ప్రశ్నాపత్రం ముందే బయటకు వస్తే వెంటనే గుర్తించడానికి ఇంటర్ తరహాలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఇంటర్, ఓపెన్ స్కూల్ సొసైటీ తరహాలో 24 పేజీల ఆన్సర్ బుక్ లెట్ ఇస్తారు. సైన్స్ ను ఈ సారి రెండు వేర్వేరు రోజుల్లో (భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం) నిర్వహిస్తున్నారు. ఈ రెండు పరీక్షలతో పాటు ఒకేషనల్ పరీక్షలకు 12 పేజీల బుక్ లెట్ ఇస్తారు.. ఈసారి అదనపు షీట్లు ఇవ్వరు. విద్యార్థులు నేరుగా హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు హాల్ టికెట్లను ఆయా పాఠశాలలకు ఇప్పటికే పంపించాం. విద్యార్థులు వైబ్ సైట్ నుంచి కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఎదురైతే పరిష్కరించేందుకు హైదరాబాద్ లోని పరీక్షల విభాగం కార్యాలయంలో 24 గంటలు పనిచేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. 040 23230942 నంబరుకు ఫోన్ చేయవచ్చు. అదే విధంగా నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలోని 9440648324,9885017701 అధికారుల నంబరులో సంప్రదించవచ్చునన్నారు.5 నిమిషాల ఆలస్యం వరకు మాత్రమే అనుమతిస్తారు. పరీక్షలు ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతాయని, అయితే 5 నిమిషాలు వరకు అలస్యమైనా అనగా, 9.35 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. అయితే జిల్లాలో పరీక్ష కేంద్రం ఎక్కడుందో ముందు రోజే చూసుకుంటే మంచిదని, రవాణా సమస్యలతో పాటు ఇంటి నుంచి పరీక్ష కేంద్రం వద్దకు వెళ్లే దూరం, సమయాన్ని అంచనా వేయవచ్చు. పరీక్ష కేంద్రంలోకి మొబైల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ లకు అనుమతి లేదు. అభ్యర్థులు హాల్ టికెట్, పరీక్ష ప్యాడ్, పెన్ , పెన్సిల్, స్కేలులకు మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. పరీక్ష సమయంలో విద్యార్థులపై ఒత్తిడి లేకుండా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని డీఈవో రమేష్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ కల్వకుర్తి వెంట మండల విద్యాధికారి శంకర్ నాయక్, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# తొండుపల్లి వద్ద ఈ కామ్ కన్వెన్షన్‌లో భారీ అగ్నిప్రమాదం

- **బుగ్గిపాలైన 7 కోట్ల ఆస్తి**
- **కార్మికులు వెల్డింగ్ చేస్తుండగా నిప్పురవ్వలు ఎగిసిపడి భారీ అగ్ని ప్రమాదం ?**
- **అగ్నికి ఆహుతి అయిన నిర్మాణంలో ఉన్న కన్వెన్షన్**
- **మంటలు ఆర్పి వేసిన అగ్నిమాపక సిబ్బంది**
- **ఎలాంటి అనుమతులు లేకుండానే కన్వెన్షన్ నిర్మాణం చేపట్టినట్టు గుర్తించిన అధికారులు**













రాజేంద్రనగర్, మార్చి 20(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న ఈ కామ్ కన్వెన్షన్ లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కార్మికులు వెల్డింగ్ నిర్వహిస్తుండగా నిప్పు రవ్వలు ఎగసిపడడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు భావిస్తున్నారు. మరోవైపు షార్ట్ సర్క్యూట్ వల్లనే అగ్ని ప్రమాదం జరిగినట్లుగా బాధితులు చెబుతున్నారు.ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించకపోయినప్పటికీ సుమారు ఏడు కోట్ల ఆస్తి బుగ్గిపాలైనట్లు అధికారులు గుర్తించారు. ఘటనా స్థలానికి ఆలస్యంగా చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను ఆర్పి వేశారు. మరోవైపు నిర్మాణంలో ఉన్న ఈ కామ్ కన్వెన్షన్ కు ఎలాంటి అనుమతులు లేకపోవడమే కాకుండా, కనీసం ఫైర్ సేఫ్టీ కి సంబంధించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేదని అధికారులు గుర్తించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి రైల్వే గేట్ సమీపంలో జీవో 111 నిబంధనలకు విరుద్ధంగా ఈ కామ్ కన్వెన్షన్ ను నిర్మిస్తున్నారు. తొండుపల్లి గ్రామానికి చెందిన మహేష్ యాదవ్ కుటుంబానికి చెందిన స్థలాన్ని శ్రీధర్ శెట్టి అనే వ్యాపారి లీజుకు తీసుకొని ఈ కామ్ పేరు తో కన్వెన్షన్ ను నిర్మిస్తున్నారు. అయితే గురువారం నాడు దాదాపు 20 మంది కార్మికులు కన్వెన్షన్ లో పనిచేస్తుండగా ఒక్కసారి గా మంటలు ఎగిసిపడ్డాయి. కార్మికులు వెల్డింగ్ చేస్తున్న సమయంలో నిప్పు రవ్వలు ఎగసిపడడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. అయితే షార్ట్ సర్క్యూట్ వల్లనే ఈ ప్రమాదం జరిగినట్లుగా కన్వెన్షన్ యజమాని శ్రీధర్శెట్టి చెబుతున్నారు. ఒక్కసారిగా మంటలు చెలరేగగానే దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలను అలుముకున్నాయి. దీంతో కన్వెన్షన్ లో పనిచేస్తున్న కార్మికులంతా ప్రాణ భీతితో ఉరుకులు...పరుగులు తీశారు. క్షణాల వ్యవధిలో మంటలు చుట్టుముట్టడంతో కన్వెన్షన్ పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. దీంతో బాధితులు డయల్ 100 ద్వారా పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అయితే ప్రమాదం జరిగాక 40 నిమిషాలు ఆలస్యంగా అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకోవడంతో అప్పటికే దాదాపు ఏడు కోట్ల ఆస్తి బుగ్గిపాలయింది. ఘటనా స్థలానికి చేరుకున్న శంషాబాద్ రూరల్ పోలీసులు ఫైర్స్ సిబ్బందిని రప్పించి రెండు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను ఆర్పి వేశారు. మరోవైపు సమయానికి అగ్నిమాపక సిబ్బంది రాకపోవడంతో కన్వెన్షన్ లో పనిచేస్తున్న కార్మికులు మంటలను ఆర్పి వేయడానికి తీవ్రంగా శ్రమించారు. అయితే ప్రమాద సమయంలో లోపల ఏసీలు, ఏసీలకు సంబంధించిన ప్లాస్టిక్ ముడి సామాగ్రి ఉండడంతో మంటలను అదుపులోకి తేవడానికి ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. ఈ మేరకు అగ్నిమాపక శాఖకు చెందిన ఏడిఎఫ్ శ్రీనివాస్ సారథ్యంలో రంగంలోకి దిగిన ఫైర్ సిబ్బంది దాదాపు రెండు గంటల పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు.

**● అనుమతులు లేకుండానే కన్వెన్షన్ నిర్మాణం**

అగ్నిప్రమాదం చోటుచేసుకున్న ఈ కామ్ కన్వెన్షన్ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేనట్లుగా అధికారులు గుర్తించారు. ఎలాంటి అనుమతులు పొందకుండానే కనీసం ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోకుండానే కన్వెన్షన్ నిర్మాణాన్ని చేపట్టినట్లు అధికారులు గుర్తించారు.

**● కన్నీటి పర్యంతమైన కన్వెన్షన్ యజమాని**

అగ్ని ప్రమాదం నేపథ్యంలో దాదాపు ఏడు కోట్ల ఆస్తి బుగ్గిపాలు కావడంతో ఈ కామ్ కన్వెన్షన్ యజమాని బాధితుడు శ్రీధర్ శెట్టి తోపాటు అతని కుటుంబం కన్నీటి పర్యంతమైంది. మరి కొన్ని రోజుల్లో కన్వెన్షన్ నిర్మాణం పూర్తి అవుతుంది అనుకున్న తరుణంలో అగ్ని ప్రమాదం రూపంలో ఆస్తి బుగ్గిపాలు కావడంతో వారు కన్నీటి పర్యంతమయ్యారు. కన్వెన్షన్ యజమాని (బాధితులు) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు.

# గొల్లగూడ గ్రామంలో నీటి వృధా కథనంపై స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి

- **గ్రామపంచాయతీ బోరు నీటినీ ట్యాంక్ లో నింపాలంటే ఒక్కరోజు పడుతుంది**
- **గ్రామ బోరుతో పాటు మిషన్ భగీరథ నీరు రావటంతో ఐదు నిమిషాల నీరు పొంగి పారాయి**
- **ఎప్పుడో ఒకసారి ఇలా జరుగుతదని గ్రామస్తుల ఆరోపణ**







వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20 నగర నిజం : వికారాబాద్ జిల్లా నవబుపేట్ మండల పరిధిలోని గొల్లగూడ గ్రామపంచాయతీకి చెందిన వాటర్ ట్యాంక్ నుండి నీరు వృధా అయిందని గురువారం కొన్ని పత్రికల్లో వచ్చిన కథనంపై గొల్లగూడ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ స్పందించారు. ఈ ప్రచురిత ప్రకటన సరైనది కాదని ఒక ప్రకటనలో విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలు వాస్తవాలు తెలుసుకోకుండా ఇలా రాయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మిషన్ భగీరథ నీరు రెండు రోజులు రావు అని మిషన్ భగీరథ సంబంధిత అధికారులు ఇచ్చిన ప్రకటనను బట్టి గ్రామంలో నీటి సమస్య కల్లెత్తకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ చెందిన బోరు ద్వారా నీటి ట్యాంకులో నింపడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో గ్రామపంచాయతీకి చెందిన నీటి ట్యాంకు నిండాలంటే సాయంకాల సమయంలో మోటార్ ఆన్ చేస్తే ఉదయం 8, 9 గంటల వరకు వాటర్ ట్యాంక్ నిండే పరిస్థితి ఉందన్నారు. ఈ నేపథ్యంలో గొల్లగూడ గ్రామ పంచాయతీకి చెందిన బోరు మోటర్ ఆన్ చేయగా అదే క్రమంలో రాత్రి సుమారుగా 10 గంటలకు మిషన్ భగీరథ నీరు రావడంతో గ్రామపంచాయతీ నీటి ట్యాంక్ తొందరగా నండి ఐదు నుండి పది నిమిషాలు మధ్య నీరు పొంగిపొర్లడం జరిగిందని తెలిపారు. నీరు పొంగిపొర్లుతున్న సమయంలో వాటర్ మాన్ నీటి ట్యాంక్ నుండి బోరు మోటర్ ఆఫ్ చేయడానికి వెళ్లే సమయంలో ఈ ఘటన జరిగి ఉండొచ్చని, నీరు ఒక ఐదు నుండి పది నిమిషాల మధ్య వృధా కావడం జరిగింది అన్నారు. ఇది అనుదినము కాదు కానీ ఇలాంటి మిషన్ భగీరథ నీరు రాని సంఘటనలు జరిగినప్పుడే ఈ విధంగా జరుగుతుందన్నారు. వాటర్ ట్యాంక్ నిండిన సమయములనే వాటర్ మ్యాన్ గ్రామపంచాయతీ బోరు మోటార్ను ఆఫ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై మిషన్ భగీరథ సిబ్బందిని వివరణ కోరగా రాత్రి 10 గంటలకు మిషన్ భగీరథ నీరు ఆ ట్యాంక్ లోకి వెళ్లడం ద్వారా ఈ సంఘటన చోటు చేసుకోవడం జరిగిందన్నారు. వాస్తవానికి మిషన్ భగీరథ నీరు వచ్చింది కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియదని మిషన్ భగీరథ సిబ్బంది తెలపడం జరిగిందని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎలా సమస్య లేకుండా మంచినీరు అందించాలనే ఉద్దేశంతో నీటిని ట్యాంక్ లో నింపితే అంటీ సంఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు.

**● ప్రతిరోజు కాదు ఎప్పుడన్నా ఒకసారి ఇలా జరుగుతది.. గ్రామస్తుల వివరణ**

నవబుపేట్ మండల పరిధిలోని గొల్లగూడ గ్రామ ప్రజలు ఈ సంఘటనపై స్పందించారు. కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలలో వాస్తవాలు లేవని ప్రతిరోజు గ్రామానికి చెందిన నీటి ట్యాంక్ నుండి నీరు పొంగిపొర్లదని తేల్చి చెప్పారు. ఎప్పుడొ ఒకసారి ఇలా జరుగుతది తప్ప ప్రతిసారి ఇలా నీరు వృధా కాదని గ్రామస్తులు పేర్కొన్నారు. ట్యాంక్ నిండిన వెంటనే వాటర్ మెన్ బోర్ బంద్ చేయడానికి వెళ్లిన సమయంలోనే ఈ విధంగా నీరు వృధా కావడం జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

# దేవరకద్రలో సంత బహిరంగ వేలం పాట వేసిన అధికారులు

- **గొర్రెల సంత వేలంలో 15 లక్షల 36 వేలకు దక్కించుకున్న కుర్వ రాంపండు**
- **పశువుల సంత వేలంలో 47 లక్షల 36 వేలకు దక్కించుకున్న ఆది హనుమంత్ రెడ్డి**



మార్చు 20,(నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీలో సంత వేలం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ మహేష్,కమిషనర్ లక్ష్మారెడ్డి,అధ్యక్షతన గురువారం పశువుల సంత వేలం పాట వేయడం జరిగింది.ఈ వేలం పాటలో పశువుల సంతను 47 లక్షల 36 వేలుకు ఆది హనుమంత్ రెడ్డి దక్కించుకున్నారు.గొర్రెల సంత వేలం వేయగా 15 లక్షల 36 వేల పాట పాడి కుర్వ రాంపండు దక్కించుకున్నారు.తై బజార్ వేలం పాట నిర్వహించగా 6 లక్షల 6 వేలకు కురువ బీరప్ప పాట పాడి దక్కించుకున్నారు.ఈ వేలం పాటలో దేవరకద్ర మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ మహేష్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, ఈవో సిత్య నాయక్,ఎస్సై బి నాగన్న,అడ్డాకుల ఎస్సై, వేణుగోపాల్,పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కౌకుంట్లలో సిసి రోడ్ల పనులు ప్రారంభించిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు



మార్చు 20 (నగరనిజం ప్రతినిధి):రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిషన్ రావు అన్నారు. గురువారం కౌకుంట్ల మండల కేంద్రంలోని ప్యాట్ల కాలనీలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సహకారంతో సిసి రోడ్ల పనులను ప్రారంభించిన కిషన్ రావు మరియు గ్రామ ప్రజలు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కార్యక్రమాలను చేపట్టుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే ప్రతి గ్రామంలోని అభివృద్ధి పనులకు చేపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి,గ్రామస్తులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు నరేష్,గ్రామ అధ్యక్షులు ప్రభు,ఓబిసి అధ్యక్షులు ఆంజనేయులు,సీనియర్ నాయకులు తుమ్మల నరసింహారెడ్డి, వడ్ల సురేంద్ర చారి,మన్నెపు రెడ్డి, వలియోద్దిన్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ఆశన్న,మాజీ వార్డ్ నెంబర్ నీలి శ్రీనివాసులు,ఉషన్న, జానకి రాములు, గిరి, ప్రసాద్, నీలి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నేత కొండ రాజు గౌడ్ ను సన్మానించిన జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్

- **వికలాంగుడైన కొండ రాజు గౌడ్ అభిమానానికి ముగ్ధుడైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్**



రాజేంద్రనగర్, మార్చి 20(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని తొండుపల్లికి చెందిన కరుడుగట్టిన బీజేపీ కార్యకర్త కొండ రాజు గౌడ్ ను ఘనంగా సన్మానించారు భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా గురువారం నాడు జిల్లా వ్యాప్తంగా పార్టీకి చెందిన నేతలు కార్యకర్తలు శంషాబాద్ కు తరలివచ్చారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను అందరూ మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సన్మానించారు. అయితే శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతాపార్టీ కరుడుగట్టిన కార్యకర్త అంగ వికలాంగుడైన కొండ రాజు గౌడ్ సైతం తమ అభిమాన నేత పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను సన్మానించడానికి అక్కడికి వచ్చేసారు. అయితే వికలాంగుడైన కొండ రాజు గౌడ్ అభిమానానికి ముగ్ధుడైన జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్.... తానే స్వయంగా రాజు గౌడ్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించడం అందర్నీ ఆకట్టుకుంది. గతంలో తాను స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసిన సందర్భంగా వికలాంగుడైన కొండరాజు గౌడ్ ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొన్నాడని ఈ సందర్భంగా రాజ్ భూపాల్ గౌడ్ గుర్తు చేసుకున్నారు. కొండ రాజు గౌడ్ భారతీయ జనతా పార్టీకి వీరాభిమాని గా ఉండడం అభినందనీయమన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# నేడు మహేశ్వరం ఫ్యూచర్ సిటీపై మేధావులతో సమావేశం

- మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ వత్తుల రఘుపతి



మహేశ్వరం మార్చ్ 20 (నగరనిజం). :నేడు ఉదయం పది గంటలకు మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ ఆధ్వర్యంలో మేధావులను కలుపుకొని కార్యక్రమం నిర్వహిస్తున్నామని మహేశ్వరం ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ సీనియర్ జర్నలిస్టు వత్తుల రఘుపతి పేర్కొన్నారు. మండల పరిధిలోని అమీర్ పేట్ పద్మావతి ఫంక్షన్ హాల్ లో భారీ ఎత్తున పార్టీలకతీతంగా జేఏసీ ఆధ్వర్యంలో మేధావులను కలుపుకొని భారీ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని . కావున ఈ కార్యక్రమానికి మహేశ్వరం మండల పరిధిలోని ఉపాధ్యాయ సంఘాలు ప్రజాప్రతినిధులు జేఏసీ కమిటీ సభ్యులు పాత్రికేయ సభ్యులు తోపాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరూ భారీ ఎత్తున సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన మహేశ్వరం మండల ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఎస్సీ వర్గీకరణ, బీసీ బిల్లుల ఆమోదం పట్ల హర్షం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్. నర్సింలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20 నగరనిజం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం చారిత్రకమని బంటారం మండల సీనియర్ నాయకులు నుర్నంపల్లి నర్సింలు హర్షం వ్యక్త పరిచారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వర్గీకరణ ఆమోదం 59 కులాలు మూడు గ్రూపులుగా విభజించి ఆయా వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం మంచి పరిణామం అన్నారు. న్యాయబద్ధమైన వాటాలు ఇకపై దక్కుతాయని తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం దేశంలోనే చారిత్రాత్రికమని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు పై నిర్ణయం తీసుకోవటం కు విషయం యువతకు సిద్ధంగా ఉపాధి కల్పించే విధంగా రాజు వికాసం పథకం ప్రారంభించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి యువతను స్వయం శక్తితో ఎదిగే విధంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని తెలిపారు.

# గొల్లపల్లిలో మిస్టరీగా మారిన తల్లి పిల్లల అదృశ్యం

- భర్త మందలించడంతో తన ఇద్దరు పిల్లలతో కలిసి ఇంటి నుండి వెళ్లిపోయిన భవాని
- పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త మల్లేష్
- మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు









రాజేంద్రనగర్, మార్చి 20(నగరనిజం ప్రతినిధి):భర్త మందలించాడని మనోవేదనకు గురైన ఓ ఇల్లాలు తన ఇద్దరు పిల్లలతో అదృశ్యం కావడం మిస్టరీగా మారింది. దీంతో తన భార్య తో పాటు ఇద్దరు పిల్లలు కనిపించడం లేదంటూ ఆమె భర్త చింతమోని మల్లేష్ గురువారం నాడు శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.శంషాబాద్ రూరల్ సీఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. శంషాబాద్ పరిధిలోని చిన్న గొల్లపల్లి గ్రామానికి చెందిన చింతమోని మల్లేష్, భవాని (22) దంపతులకు లోకేష్ (4) తోపాటు 11 నెలల కూతురు ఉన్నారు. అయితే సరిగ్గా చదవడం లేదని భావించి కుమారుడు లోకేష్ కు చెంచాతో వాతలు పెట్టింది భవాని. ఆ సమయంలో భర్త మల్లేష్ పని మీద బయటకు వెళ్ళాడు. అయితే ఈ ఉదంతాన్ని గమనించిన మల్లేష్ సోదరుడు రమేష్ ఫోన్ చేసి తన అన్నకు సమాచారం అందించాడు. దీంతో మల్లేష్ ఫోన్ చేసి భార్య పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీంతో మనస్థాపానికి గురైన భవాని చెప్పా పెట్టకుండా తన కుమారుడు లోకేష్ తో పాటు 11 నెలల కూతుర్ని తీసుకొని ఎటో వెళ్లిపోయింది. దీంతో ఇంటికి వచ్చిన మల్లేష్ భార్య పిల్లలు కల్పించకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించాడు. ఎంత వెతికిన ప్రయోజనం లేకపోవడంతో గురువారం నాడు శంషాబాద్ రూరల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో భర్త మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. కనిపించకుండా తప్పిపోయిన భవాని 5.1 ఎత్తు సోలో రంగు కలిగి ఉంటుందని, ఇంటి నుండి వెళ్లినప్పుడు ఒంటిపై ఎరుపు రంగు టాప్, గోధుమ రంగు ప్యాంటు (కుర్తా) ధరించి ఉన్నట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. తప్పిపోయిన భవాని తెలుగు భాష మాత్రమే మాట్లాడుతుందని, ఎవరికైనా ఏదైనా సమాచారం తెలిస్తే శంషాబాద్ పోలీసులకు తెలియజేయాలని ఆయన సూచించారు.

# రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటు.. ఎస్ఎఫ్ఐ




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20 నగర నిజం : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో విద్యా రంగానికి 30% బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటని వికారాబాద్ జిల్లా ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షు సతీష్ అక్బర్ లు అన్నారు.భారత విద్యార్థి ఫెడరేషన్ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తా దగ్గర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్ జిల్లా అద్యక్షుడు అక్బర్ మాట్లాడుతూ 2025 -26 సంవత్సరానికి 23,108 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగిందని గత బడ్జెట్ కంటే ఈ సంవత్సరం బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 1816 కోట్లు మాత్రమే అధికంగా కేటాయించడం జరిగిందన్నారు. ఈ 1816 కోట్లు పెరిగిన ధరలకు మాత్రమే సరిపోతాయి విద్యారంగా అభివృద్ధికి ఏమాత్రం సరిపోవు, ఈ బడ్జెట్ విద్యారంగానికి ప్రభుత్వ పాఠశాలలకు మరియు సంక్షేమ గురుకుల హాస్టల్స్ కు యూనివర్సిటీలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా ఈ బడ్జెట్ కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8 వేల కోట్ల రూపాయల వరకు పెండింగ్లో ఉన్నాయి వీటిని వెంటనే విడుదల చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలి కానీ రాష్ట్రప్రభుత్వము విద్య రంగానికి 7. 57% మాత్రమే కేటాయించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో గురుకుల హాస్టల్స్ కళాశాలకు యూనివర్సిటీలు అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో 30% నిధులు కేటాయించాలి ,యూనివర్సిటీలను అభివృద్ధి చేయాలంటే ఈ బడ్జెట్ ఏమాత్రం సరిపోదు, కాంగ్రెస్ ప్రభుత్వం రానురాను విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయకుండా తక్కువ నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి నియమించి ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేయాలని అలాగే వికారాబాద్ జిల్లా నుండి సీఎంగా ప్రాతినిధ్యం వహిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సౌకర్యాలు లేకపోవడం వలన విద్యార్థులు ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలకు వెళు_న్నారన్నారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు అయిన మంచినీరు సౌకర్యం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. టాయిలెట్స్ మరుగుదొడ్లు లేనటువంటి పరిస్థితి ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతుంది వెంటనే ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్లో విద్య రంగానికి 30%నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు రాకేష్ గోపాల్ ప్రశాంత్ రాజు అరుణ్ డి.రాకేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులపై భట్టి విక్రమార్కకు శాట్ చైర్మెన్ శివసేనా రెడ్డి ధన్యవాదాలు



హైదరాబాద్ మార్చి 20 (నగరనిజం న్యూస్ ): రాష్ట్ర బడ్జెట్లో క్రీడలకు భారీ కేటాయింపులు చేయటం పట్ల తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్) చైర్మెన్ కే. శివసేనా రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బిఆర్ఆస్ ప్రభుత్వం చివరి బడ్జెట్లో క్రీడలకు రూ. 134.8 కోట్లు మాత్రమే కేటాయించగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం క్రీడా రంగానికి రూ. 465 కోట్లు కేటాయింపులు చేయటం చరిత్రాత్మకమని శివసేనారెడ్డి తెలిపారు. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను గురువారం కలిసిన శివసేనారెడ్డి క్రీడా సమాజం తరఫున శాలువాతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. పదేండ్లలో కుంటుపడిన క్రీడారంగాన్ని చక్కదిద్ది, దేశంలోనే తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దటంతో పాటు యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటిని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో సిద్ధం చేయాలని ఈ సందర్భంగా శివసేనతో భట్టి విక్రమార్క అన్నారు. తొలి ఏడాదే రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు అంచెల్లో సీఎం కప్ పోటీలను విజయవంతంగా నిర్వహించిన శాట్ యంత్రాంగాన్ని డిప్యూటీ ముఖ్యమంత్రి అభినందించారు. గత ఏడాది బడ్జెట్‌తో పోల్చితే ఈ సారి రూ. 100 కోట్లు అదనంగా క్రీడలకు కేటాయింపులు చేసిన సంగతి తెలిసిందే.

# బిసిలకు 42% రిజర్వేషన్లు సామాజిక న్యాయం సాధించడానికి కీలకమైన అడుగు

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు కాస నర్సింహా యాదవ్




మల్కాజిగిరి మార్చి 20 (నగరనిజం న్యూస్ )తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు (బిసిలు) 42% రిజర్వేషన్లు కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత మరియు లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మరియు ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు కాస నర్సింహా యాదవ్ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ బిల్లు తో పాటు ఎస్సి,ఎస్ టి బిల్లులకు ఆమోదం తెలిపి అన్నీ వర్గాలకు సమాన్యాయం చేశారన్నారు. ఈ బిల్లు తో కుల గణన మరియు రిజర్వేషన్ విధానాల గురించి దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది అని అన్నారు. బి సి ల ప్రస్తుత శాతం నుండి 42% కి పెరగడం వల్ల తెలంగాణలో బిసిలకు సామాజిక న్యాయం సాధించడానికి ఇది కీలకమైన అడుగు అని బిల్లు ఆమోదం తో రాష్ట్రంలో రిజర్వేషన్ విధానాలకు గణనీయమైన ప్రభావాలను చూపుతదన్నారు. మొత్తం మీద, తెలంగాణ రాష్ట్ర బిసి బిల్లు తో దేశం లో చాలా విస్తృతమైన ప్రభావాలను చూపుతుంది అని నర్సింహా యాదవ్ అన్నారు

# శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమంలో వైభవం గా అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు





బాసర మార్చి 20 (నగరనిజం న్యూస్ )శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలో శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపములో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమము( కోటి పార్థివలింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము ) మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమములు, అధ్యాత్మిక ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు వైభవం గా జరిగినవి. ముందుగా దీపారాధన,కలశస్థాపన, పుణ్యాహవచనము ,లక్ష్మీ గణపతి, వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య, కోటి పార్థివ లింగ సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకము , కుంకుమార్చన ,గణపతి, నవగ్రహ ,రుద్ర ,సరస్వతి హెూమములు, భూదాన సంకల్ప పూజ, మరియు అన్నదానము ఘనంగా జరిగింది..సాంస్కృతిక కార్యక్రమములో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన , 1 సంభాషణ సంస్కృత మాస పత్రిక సంపాదకులు, సంస్కృత ఉపన్యాసకులు డా రాజేంద్ర ప్రసాద్ కు ఉత్తమ ఆధ్యాత్మిక సేవ పురస్కారం మరియు నాట్య గురువులు హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ కృష్ణవేణి కళా నిలయం అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు , నాట్య గురువులు కాంచన, శ్రీ నాట్యం డ్యాన్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు నాట్య గురువులు విజయలక్ష్మి లకు ఉత్తమ సాంస్కృ తిక నాట్య సేవా పురస్కారము శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీనిర్మల సంధ్య అంబికానాథ శర్మ దంపతులు అందజేసినారు. ఉత్తమ ఆధ్యాత్మిక భక్తి సేవ పురస్కార గ్రహీత డా రాజేంద్ర ప్రసాద్ సభలో మాట్లాడుతూ బాసర సరస్వతి క్షేత్రము లో ఈ పురస్కారం తీసుకోవడము ఆనందము గా మరియు గర్వము గా ఉన్నదని మరియు బాసర సరస్వతి దేవాలయం సన్నిధి లో వ్యయ ప్రయాసలకు ఓర్చి ప్రతి నెల మాసోత్సవము భాగము గా పూజ కార్యక్రమములు, సంగీత, సాహిత్య,నృత్య, ధార్మిక , ఆధ్యా త్మిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని ప్రశంసించారు. ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథ శర్మ సభలో మాట్లాడుతూ ఏప్రిల్ 20 వతేదీ న బాసర సరస్వతి క్షేత్రము లో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్ర మ మాసోత్సవం సందర్భముా గా భరత నాట్య, కూచిపుడి నాట్య ప్రదర్శనలు నిర్వహించనున్నా మని ఆసక్తి గల నాట్య గురువులు 9948332032 ఈ నెల 25 లోపు సంప్రదించి మీ సంస్థ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. నాట్య గురువుల శిష్యులు చేసిన నాట్యము చూపురులను ఆకుట్టుకుంది. మరియు బొల్లాప్రగడ శశిశర్మ అష్టావధానం నిర్వహించారు .నిర్మల్ పట్టణ వాస్తవ్యులు ప్రముఖ వ్యాపారవేత్త నూకల దయాకర్ మాధవి దంపతులు, నిజమాబాద్ పట్టణ వాసులు వ్యాపార వేత్త దొంతుల చంద్రశేఖర్, ధనలక్ష్మి దంపతులు కోమటి కొండాపురం వాస్తువులు పల్లికొండ శ్రీనివాస్ స్వప్న దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆవు లేని ఇల్లు ప్రియమైన వారు లేని ఇల్లు లాంటిది

- గోప్రేమికురాలు ,ప్రచారక్ శ్రద్ధే గోపాల్ సరస్వతీజీ



హైదరాబాద్ మార్చి 20 (నగరనిజం న్యూస్ )ఆవు లేని ఇల్లు ప్రియమైన వారు లేని ఇల్లు లాంటిదని గోప్రేమికురాలు ,ప్రచారక్ శ్రద్ధే గోపాల్ సరస్వతీజీ అన్నారు. మన జీవితంలో పవిత్రమైన గోవు యొక్క ఔచిత్యాన్ని గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆమె నడుము కట్టుకొని తన ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఈ సందర్భంగా సరస్వతీజీ మాట్లాడుతూ బ్రిటీషర్లు భారతదేశంపై దండెత్తడానికి ముందు భారతదేశం 80 కోట్ల ఆవుల సంతతి కి నిలయంగా ఉండేది, ఇప్పుడు వాటి జనాభా 9 కోట్లకు తగ్గిందన్నారు. ఇప్పుడు ప్రతి భారతీయుడు గోవులను కసాయిల నుండి రక్షించబడటమే కాకుండా వాటి జనాభా కూడా పెరుగేటట్లు చూడాలి, అని సాధ్వి అన్నారు.ధ్యాన్ ఫౌండేషన్ భారతదేశం అంతటా 47 గోశాలలను నిర్వహిస్తోంది మరియు 70,000 ఆవులకు ఆశ్రయం కల్పిస్తోంది. సరిహద్దు ట్రాఫికింగ్ నుండి ఆవులను రక్షించడానికి ఇది సరిహద్దు భద్రతా దళంతో కలిసి పనిచేస్తుంది. ఆవు విశ్వవ్యాప్త మాత అని, భారతదేశం యొక్క అత్యంత పవిత్రమైన జంతువు అని, ఆవు యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తూ భారతదేశం అంతటా పర్యటిస్తున్న గౌ ప్రేమి మరియు ప్రచారక్‌గా మారిన ఔత్సాహికురాలు శ్రద్ధే గోపాల్ సరస్వతిజీ దీదీజీ చెప్పారు.గౌ మాత గురించిన మన ప్రాచీన గ్రంధాల నుండి అరుదైన వాస్తవాల సేకరణ, ఐదు రోజుల ఆధ్యాత్మిక చర్చ మరియు కథల కథనం, గౌ కృపా కథకు అనే కార్యక్రమానికి సంబంధించి ఆమె నగరంలో ఉంది. మన గ్రంథాల ద్వారా మరియు వాటి నుండి రుజువులు మరియు సాక్ష్యాలతో కూడిన ఎక్కువ విషయాలను మీరు బహుశా ఎన్నడూ వినలేదు. వీటిని 'గౌ కథలు'గా చెబుతారు. ఆమె హరే కృష్ణ గోల్డెన్ టెంపుల్ (సంకీర్తన్ భవన్), రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్‌లో ఈ విషయం పై ఐదురోజుల పాటు ప్రవచనాలు నిర్వహిస్తున్నారు . మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన 29 ఏళ్ల సాధ్వి ఆధ్యాత్మిక మరియు స్వచ్ఛంద స్వచ్ఛంద సంస్థ అయిన ధ్యాన్ ఫౌండేషన్ ఆహ్వానం మేరకు ఐదు రోజుల పర్యటన కోసం నగరానికి తన తొలి పర్యటనకు వచ్చింది. శంషాబాద్‌లోని గోలూరు రోడ్డులోని పెద్దషాపూర్‌లోని ధ్యాన్ ఫౌండేషన్‌లో గత ఐదేళ్లుగా ధ్యాన్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న గౌశాలను ఆమె సందర్శించారు, ఇది 3000ం రక్షించబడిన, వదిలివేయబడిన, అనారోగ్యంతో ఉన్న గాల్వనైజ్‌లకు నిలయం.

# తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం ఆర్ కృష్ణయ్య కృషి ఫలితమే..

- **తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీ కలిసిన కొనిజర్ల మండలం కాంగ్రెస్ పార్టీనాయకుడు ఊట్కూర్ రంజిత్**



ఖమ్మం : మార్చి 20,( నగర నిజం బ్యూరో ):పెద్దగోపతి గ్రామపంచాయతీల ఎస్సీ సోదరులకు ఉన్న స్మశాన వాటికకు కావాల్సిన కాంపౌండ్ వాల్ కావాలని మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన ఊటుకూరి రంజిత్ ఈ సందర్భంగా ఊటుకూరు రంజిత్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా కొణిజర్ల మండల కేంద్రంలో పెద్దగోపతి గ్రామపంచాయతీలో , కొన్ని సంవత్సరాలుగా పెద్దగోపతి ఎస్సీ సోదరులందరూ కొంచెం కొంచెం సేతి సాయం అందించుకుంటూ వారి దగ్గరికి వచ్చిన డబ్బుతోనే స్మశాన వాటిక సుమారు రెండు ఎకరాలు మందం ఎస్సీ సోదరులు స్మశాన వాటికను 30 సంవత్సరాలు క్రితం ఎస్సీ సోదరులందరూ కలిసి కొన్నారు, 30 సంవత్సరాలు అయినా కానీ రెండు ఎకరాలు మందం ఉన్న స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ లేదని మంత్రివర్యులకు తెలియజేసినారు అదేవిధంగా ఆ ఎస్సీ సోదరులకు తెలియకుండా సుమారు రెండు ఎకరాల్లో ఉన్న స్మశాన వాటికలో ఉన్న మట్టిని కూడ పెద్ద గోపతి లో అగ్ర నాయకులు స్మశాన వాటికలో ఉన్న మట్టిని కూడా తీసుకువెళ్లి వేల రూపాయలు దండుకున్నారు ఎస్సీ సోదరులకు తెలియకుండా ఆ స్మశాన వాటికలో ఉన్న మట్టిని కూడా తరలించి ఆ స్మశాన వాటికలో పెద్ద లోయ చేసినారు,పెద్దగోపతి గ్రామపంచాయతీ ఎస్సీ ఏ ఎస్సి బి సోదరుల తరఫున మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంపౌండ్ వాల్ కట్టించాలని కోరిన మరుక్షణమే మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తక్షణమే కాంపౌండ్ వాల్ కట్టిస్తానని తెలియజేసినారు

# దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదాలు పంపిణీ



ఖమ్మం : మార్చి 20, ( నగర నిజ బ్యూరో ):ఖమ్మం ఎన్ఎస్పి గట్టయ్య సెంటర్ రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం రోటరీ సర్వీస్ సెంటర్ లో 60 మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదాలను పంపిణీ చేయడం జరిగింది . దీనికి అమెరికాలోనే ఏకం సంస్థ వారు 2,61,000 వేల రూపాయలను సహాయంగా అందించారు . కృత్రిమ పాదాలతో పాటు బూట్లు కూడా ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవి మల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు , మహేశ్వరి గోల్డ్ అధినేత అరవపల్లి అశోక్ పాల్గొని రోటరీ సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లాది వాసుదేవ్ రోటరీ క్లబ్ అధ్యక్షులు నల్లమోతు రవీంద్రనాథ్ కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు కో ఆర్డినేటర్ పసుమర్తి రంగారావు ఏ జి భూషణ్ రావు మేకల బిక్షమయ్య నాగేశ్వరావు సుధాకర్ ముత్తయ్య తదితరులు హాజరయ్యారు .

# తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దామోదర్ రాజనర్సింహ కు ధన్యవాదాలు తెలియజేసిన కర్నే రామారావు



ఖమ్మం : మార్చి 20, (నగర నిజం బ్యూరో) అసెంబ్లీ సమావేశలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదం తెలిపినందుకు దక్కల సంఘం నుంచి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కర్నెరామారావు ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సిం కు , ఎమ్మెల్యే వేముల వీరేశం కు దక్కలి కిన్నెర కళాకారులతో కలిసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కర్నె రామారావు మాట్లాడుతూ 30 సంవత్సరాల చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్లలో రాహుల్ గాంధీ , మల్లికార్జున కార్గే , డిక్లరేషన్కు తూచా తప్పకుండా కట్టుబడి ఎస్సీ లో ఇంకా 57 కులాలకు సముచిత న్యాయం కల్పించి వర్గీకరణ చేయడం జరిగిందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దక్కలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహంకాళి అశోక్ రేణిగుంట పోచప్ప గౌరారపు రత్నం గౌరవరపు రవి ఆంతోని వెంకన్న పొట్టేటి రఘు కర్నె ముత్యాలు సాలమ్మ తదితరులు పాల్గొన్నారు .

# పేట నియోజకవర్గంలో మంచినీటి సమస్యలు లేకుండా చూసుకోవాలి

- **ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం**
- **పేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి**







నారాయణపేట,మార్చి 20, (నగర నిజం ): ప్రస్తుత వేసవికాలంలో నారాయణపేట నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చూసుకోవాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెంపర్ణిక రెడ్డి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో మండలాల ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. అనంతరం ధన్వాడ మండల కేంద్రంలో రెస్లింగ్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని పేట ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నారాయణపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీలకు చట్టసభలో, 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణకు బిల్లును శాసనసభల్లో ప్రవేశపెట్టి ఆమోదం పొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున, జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాల పర్ణిక రెడ్డి గారికి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూక్య సురేష్ నాయక్ చొరవతో విద్యార్థిని విద్యార్థులకు ప్రమాదం తప్పింది



ఖమ్మం : మార్చి 20, ( నగర నిజం బ్యూరో )ఏదులపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో గల పిల్లలు ఆటలు ఆడుకునే స్థలంలో విద్యుత్ తీగల గల కరెంటు స్తంభం ప్రమాధకరంగా ఉన్నది. పిల్లలు ఆటలు ఆడుతుండగా కరెంటు ఎర్త్ వస్తుందని అన్నారు. పిల్లలు మూడు సంవత్సరాల నుండి ఎవరు పట్టించుకోక చాల ఇబ్బందికి గురవుతున్నారు. ఈ విషయం ఎదులాపురం జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి మరియు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు భూక్య సురేష్ నాయక్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ ఏ ఈ గారినీ భూక్యా.సురేష్ నాయక్ సంప్రదించగా 200 మీటర్లు సర్వీస్ వైరు కావాలి అని కోరగా వెంటనే స్పందించి సర్వీస్ వైర్ ను తెప్పించి మార్పించడం జరిగింది. ఈ సర్వీస్ వైరుకు ఖర్చుల నిమిత్తం రూ 7 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సురేష్ నాయక్ చిన్నారులను దృష్టి లో పెట్టుకొని పిల్లల ప్రాణాలు ప్రమాదం నుండి కాపాడడానికి తన వంతు సహాయంచేసినారు. ఈ విషయంపై ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు,తల్లిదండ్రులు, ఎదులాపురం ప్రజలు భూక్యా సురేష్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజీవ్ యువ వికాస పథకం సద్వినియోగం చేసుకోవాలి

- **ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్**



చౌటుప్పల్ మార్చ్ 20 (నగర నిజం) : ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించడం హార్షనీయమని కాంగ్రెస్ ఐ ఎన్ టి యు సి చౌటుప్పల పట్టణ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస పథకంలో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5,000 మంది చొప్పున రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6000 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60-80% వరకు రాయితీ ఇవ్వడం సంతోషకరమని అన్నారు.ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరోసారి నిరూపితమైందన్నారు. రాజీవ్ యువ వికాస పథకం సోమవారం నుండి ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తికరమైన యువత ఆధార్ కార్డు,క్యాస్ట్ ఇన్ కమ్ సర్టిఫికెట్లు జతచేసి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన చౌటుప్పల్ బిఆర్ఎస్ శ్రేణులు





చౌటుప్పల్ మార్చ్ 20 (నగర నిజం) : భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామా రావు సూర్యాపేట జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెళు తుండగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, చింతల దామోదర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు గిరికటి నిరంజన్ గౌడ్,మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు పెద్దింటి బుచ్చిరెడ్డి, కర్నాటి వెంకటేశం, ఢిల్లీమాధవరెడ్డి, కొత్త పర్వతాలు యాదవ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, చిన్నం బాలరాజు కురుమ, మెట్టు మహేశ్వర్ రెడ్డి, గుండెబోయిన వెంకటేష్ యాదవ్,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉడుగు మల్లేష్ గౌడ్, గుండె బోయిన అయోధ్య యాదవ్,సుర్వి మల్లేష్ గౌడ్, మునుకుంట్ల నరసింహ గౌడ్, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎండీ హాతర్ పాషా, నలపరాజు రమేష్, మున్నా, చెక్క రాములు, చెవకొని మహేష్,జువ్వి శివ, బాలగోని శ్రీనివాస్, బండ్ల శ్రీకాంత్, దోర్నాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుంది

- **నియోజకవర్గ ప్రజల తరఫున సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు**
- **మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**



మహేశ్వరం మార్చ్ 20 (నగరనిజం) :అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం సమన్యాయం చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ పార్టీ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంపు తో పాటు రాజీవ్ యువ వికాస్ పథకం చరిత్రలో నిలిచిపోనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు ఉద్యోగాలు వ్యాపారాల్లో కేవలం అగ్రవర్ణాలే కాకుండా అన్ని వర్గాలు రాణించేందుకు స్కిల్ యూనివర్సిటీని నెలకొల్పుతున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సబావట్ కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి హరీష్ కుమారుని పుట్టినరోజు వేడుకలు



గజ్వేల్ మండలం, మార్చి, 20,(నగర నిజం): రిమ్మనగూడ గ్రామానికి చెందిన కామేపల్లి హరీష్ కుమార్ ని పుట్టినరోజు సందర్భంగా తను చదువుకున్న ప్రాథమిక పాఠశాలకు, విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సుమారు 50 వేల రూపాయలు విలువచేసే వాటర్ ప్యూరిఫైయర్ ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు మాత్రమే అన్ని రకాల సృజనాత్మక నైపుణ్యాలు ఉన్నాయని వారే ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. మన ఊరి విద్యార్థులను అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. విద్యార్థుల మధ్య తన కొడుకు పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగభూషణం మరియు టీచర్లు భద్రమ్మ , సురేష్, నాగరాణి , ఏ ఏ పి సి చైర్మన్ కృష్ణవేణి మరియు ఎస్టీటీయూ అధ్యక్షుడు రవికుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదిన వేడుకలు

- **కుకునూరు పల్లి మండలం బిజెపి అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో**



**కుకునూరు పల్లి మండలం, మార్చి, 20,(నగరనిజం): మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదిన సందర్భంగాచిన్నాకిష్టాపూర్ గ్రామం లో గల జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో కుకునూరు పల్లి మండల బిజెపి అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి ఆదేశాల మేరకు పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్ను ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు చెన్న శ్రీనివాస్, ఉపధ్యాయ బృందం ,మరియు బిజెపి కార్యకర్తలు, రమేష్, ఆనంద్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

21 శుక్రవారం,మార్చి,2025

# 22న జెండా చౌరస్తా వద్ద హనుమాన్ శోభాయాత్ర సమీక్షా సమావేశం - బాబు రమేష్

- హిందూ బంధువులందరూ సమావేశంలో పాల్గొనాలని బాబు రమేష్ పిలుపు
- ఏప్రిల్ 12న హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తామని ప్రకటన
- ఝాన్సీ లక్ష్మీబాయి, చత్రపతి శివాజీ ని ఆదర్శంగా తీసుకొని చిన్నారులకు కర్ర సాము లో శిక్షణ





రాజేంద్రనగర్, మార్చి 20(నగరనిజం ప్రతినిధి):మార్చి 22వ తేదీన రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ జండా చౌరస్తా వద్ద హనుమాన్ శోభాయాత్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించ తలపెట్టినట్లు శివ హనుమాన్ తుల్జా భవాని మాత దేవాలయం నేత బాబు రమేష్ ప్రకటించారు. ఏప్రిల్ 12వ తేదీన శంషాబాద్ లో తలపెట్టిన హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేసే లక్ష్యంతో ఈ సమావేశాన్ని నిర్వహించ తలపెట్టినట్లు ఆయన గురువారం నాడు ఒక ప్రకటనలో వెల్లడించారు. హనుమాన్ శోభాయాత్ర వేడుక నేపథ్యంలో మార్చి 22వ తేదీ సాయంత్రం 6 గంటలకు జెండా చౌరస్తా వద్ద ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శంషాబాద్ ప్రాంతానికి చెందిన సమస్త హిందూ బంధువులందరూ ఈ సమావేశానికి హాజరుకావాలని బాబు రమేష్ విజ్ఞప్తి చేశారు.

**● చిన్నారులకు కర్ర సాములో శిక్షణ -బాబు రమేష్**

రేపటి తరానికి చెందిన పిల్లలు ఝాన్సీ రాణి, చత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగేలా చిన్నారులకు కర్ర సాము లో శిక్షణ ఇస్తున్నట్లు బాబు రమేష్ వెల్లడించారు. ఆత్మ రక్షణ కోసం చిన్నారులు తప్పనిసరిగా కర్ర సాగులో ప్రావీణ్యం పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

# తాండూర్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చిత్రపటాల కి పాలాభిషేకం





నగరనిజం తాండూర్ ప్రతినిధి మార్చి 20 :::: వికారాబాద్ జిల్లా తాండూర్ నియెజకవర్గ యుజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుపాకుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా, ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇదివరకు చేయని విధంగా చరిత్రలో నిలిచిపోయే బిల్లు బీసీ బిల్లు. బీసీలకు విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలలో 42% రిజర్వేషన్ బిల్లును, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు చట్ట భద్రత కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి, మా తాండూర్ నియోజకవర్గంలో మూనుపెన్నాడు జరగని అభివృద్ధిని చేస్తున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చిత్రపటాలకు గురువారం రోజు తాండూర్ మండలం కేంద్రం (గౌతాపూర్) లో పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌతపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు పటేల్, మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి, చెంగోల్ రాము, శ్రీనివాస్, తాండూర్ మండల యూత్ అధ్యక్షులు టి సుధాకర్, గౌతాపూర్ యూత్ నాయకులు హరి, ప్రవీణ్, శ్రీనివాస్,రమేష్, భరత్ కిషోర్, శ్రీనివాస్ గౌడ్, బి.రాజు, పట్నం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై జగదేవపూర్ పోలీసుల దాడి



**● ఎస్సై చంద్రమోహన్ ఆధ్వర్యంలో**

జగదేవపూర్ మండలం, మార్చి , 20,(నగరనిజం): మండల కేంద్రం పోలీస్ స్టేషన్ పరిధిలోని జగదేవపూర్ గ్రామ శివారులో ఏ ఎమ్ ఆర్ కెనాల్ పక్కన కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ సిబ్బందితో కలిసి వెళ్లి రైడ్ చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 2800/- రూపాయలు, స్వాధీనం చేసుకున్నారు, వారిపై కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు.

**● పేకాట ఆడిన వారి వివరాలు**

1 తొలిచుక్క భాస్కర్, నివాసం ఇటిక్యాల
2 నాచారం శ్రీనివాస్, నివాసం గొల్లపల్లి
3 మహమ్మద్ షాదుల్లా, నివాసం జగదేవపూర్
4 రెడ్డమైన రాజు, నివాసం జగదేవపూర్

ఈ సందర్భంగా జగదేవపూర్ ఎస్ఐ చంద్రమోహన్ మాట్లాడుతూలి గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనేసమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# విద్యార్థులకు డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన సి ఐ గోవింద రెడ్డి

**● కార్యక్రమంలో పాల్గొన్న ఎచ్ ఎం సత్యప్రసాద్**





మేడిపల్లి,మార్చ్20(నగరనిజం): నేటివిద్యార్థులుబావిభారత పౌరులుగా,ఉజ్వల భవిష్యత్తుతో పాటు ఉన్నత శిఖరాలను అధిరోహించే విధంగా ఎదగాలని మేడిపల్లి సిఐ గోవిందరెడ్డి అన్నారు.ఈమేరకు గురువారం మేడిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలప్రధానోపాధ్యాయులుఎల్ సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహనకార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,మంచిగా చదువుకొనిఉన్నత శిఖరాలకుచేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ రోజుల్లోవిద్యార్థులపై అనేకరకాలవ్యసనాలు ప్రభావంచూపుతున్నాయని డ్రగ్స్ వాడకం, గంజాయి, సిగరెట్, దుర్వినియోగం లాంటి వ్యసనాలు చెడు ముఖ్యంగా మొబైల్ పరిసర ప్రాంతాల్లో కొంతమంది చెడు వత్తులతో తిరగడం మూలంగాబానిసలుగామారేఅవకాశం ఉందన్నారు.కావున విదార్థులుచట్టాలపై అవగాహన కల్గి ఉండి నేరాల జోలికి వెళ్ళి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిసారు. అనంతరం పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సత్య ప్రసాద్ మాట్లాడుతూ... విద్యార్థులుదురలవాట్లకు,చెడువ్యసనాలకుదూరంగాఉండాలని తెలిపారు.మీతల్లిదండ్రులఆశయాలకుఅనుగుణంగాకష్టపడిచదివి ప్రయోజకులుగా ఎదగాలనిఆకాంక్షించారు.

# మునిగడప గ్రామంలో పెండింగ్‌లో ఉన్న కెనాల్ పనులను పరిశీలించిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి





జగదేవపూర్ మండలం, మార్చి,20,(నగరనిజం): మునిగడప గ్రామంలో పెండింగ్ లో ఉన్న కెనాల్ పనులను పరిశీలించిన వంటేరు ప్రతాప్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలోని కెసిఆర్ ప్రభుత్వం కొండ పోచమ్మ సాగర్ నుండి మునిగడప చెరువు వరకు కాల్వపములను 99 శాతం పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు కేవలం ఒక్క శాతం పనులంటే రెండు ప్యాచెస్ పనులు పెండింగ్లో ఉన్నాయి, 40 నుండి 50 గజాలు బ్రిడ్జి కట్టి కెనాల్ ను పూర్తి చేస్తే మునిగడప చెరువులకు నీళ్లు వచ్చి నిండుతదన్నారు మునిగడప చెరువు నింపుతే గొల్లపల్లి, మాందాపూర్ దౌలాపూర్ బస్వాపూర్ తిమ్మాపూర్ చాట్లపల్లి, వట్టిపల్లి 10 నుండి 15 గ్రామాల చెరువులను నింపి ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరును అందించడం జరుగుతుందన్నారు. చెరువులను నింపడం వలన భూగర్భ జలాలు పెరుగుతాయి అన్నారు. దాదాపు ఈ కెనాల్ నాలుగు కిలోమీటర్ల పొడవు ఉందని చుట్టూ ఉన్న పంటలకు బోర్ల ద్వారా రైతులు సాగునీరును పంట పొలాలకు పారించుకోవచ్చని తెలిపారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం కెనాల్ పనులను 99% పూర్తిచేస్తే ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క శాతం పనులను కూడా చేయడం లేదని మండిపడ్డారు, రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించి రైతుల పొలాలను ఎండబెడుతుందన్నారు, ఇరిగేషన్ ఈఎంసి గారికి, మరి %ఎచ% గారికి కి సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న, ఫోన్ చేసిన, వినతి పత్రాలు అందజేసిన స్పందించడం లేదని తెలుపుతూ రైతులకు మాత్రం సాగునీరు వదలడం లేదని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సాగునీరు అందించడానికి గజ్వేల్ నియోజకవర్గ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించడానికి గతంలోని కేసీఆర్ ప్రభుత్వం మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లాంటి ప్రాజెక్టులను నిర్మాణం చేసి కాలువల నిర్మాణం చేయడం జరిగిందన్నారు, అక్కడక్కడ కాలువల పనులు కొన్ని పెండింగ్లో ఉన్నాయి, కానీ ప్రస్తుత కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వం 15 నెలలు గడుస్తున్న కనీసం కాలువలలో తట్టడు మన్ను కూడా తీయకుండా పనులను పెండింగ్లో ఉంచి రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతాంగానికి సాగునీరు అందించడానికి గతంలోని కేసీఆర్ ప్రభుత్వం ఇరిగేషన్ ఆఫీస్ ను గజ్వేల్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చడానికి గజ్వేల్ లో ఉన్న ఇరిగేషన్ ఆఫీస్ రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలో కొడంగల్ కు తరలించకపోవడం దారుణం అన్నారు. అంతేకాకుండా గజ్వేల్ లో కేసీఆర్ ప్రభుత్వం గజ్వేల్ పట్టణానికి మరియు రాజీవ్ రహదారికి అనుసంధానం చేస్తూ గజ్వేల్ నియోజకవర్గం లోని అన్ని రోడ్లను డబుల్ రోడ్లుగా మార్చారన్నారు గజ్వేల్ ఐఓసీ కార్యాలయంలో ఆర్ అండ్ బి ఈఈ ఆఫీసును ఏర్పాటు చేయడం జరిగింది కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ అండ్ బి ఆఫీస్ ను కూడా కొడంగల్ తరలించుకపోవడం చాలా దారుణం అన్నారు.రాజకీయ లబ్ధికోసం కెసిఆర్ గారిని విమర్శించడం పనికిరాని మాటలు మాట్లాడడం కాంగ్రెస్ నాయకులకు రేవంత్ రెడ్డి వారసులకు అలవాటైందని తెలిపారు.గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి కలెక్టరేట్ నుండి రాజ్ భవన్ కు పాదయాత్ర పెట్టుకోవడం సిగ్గుచేటు అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన 420 హామీలను అమలుకాని ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచే విధంగా గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కానీ, నర్సారెడ్డి గాని పాదయాత్ర చేస్తే కలెక్టరేట్ నుండి గాంధీభవన్ కు కానీ లేదా సెక్రటేరియట్ రేవంత్ రెడ్డి చాంబర్ వద్దకు కానీ పాదయాత్ర చేసి ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా మీ ముఖ్యమంత్రి కి తెలుపాలని సూచించారు.గతంలోని కెసిఆర్ ప్రభుత్వం గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం 180 కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక వాటిని రద్దు చేయడం చాలా దారుణం అన్నారు, నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. తిరిగి 180 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయమని డిమాండ్ చేస్తూ సెక్రటేరియట్ రేవంత్ రెడ్డి చాంబర్ వరకు వరకు పాదయాత్రలు చేసే మేం కూడా మీతో కలిసి వస్తామని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు.గతంలోని కేసీఆర్ ప్రభుత్వం కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ ప్రాజెక్టు ల కింద ఉన్న కాలువల నిర్మాణం కోసం డబ్బులను మంజూరు చేయడం జరిగింది అన్నారు వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఇంటికి పాదయాత్ర చేయలని సూచించారు. అంతేకాకుండా గజ్వేల్ నియోజకవర్గం లో దాదాపు 10000 వేల మంది రైతులకు రుణమాఫీ కాలేదు అన్నారు, రైతుల పక్షాన పోరాడుతూ కలెక్టరేట్ నుండి గాంధీభవన్ వరకు లేదా సెక్రటేరియట్ రేవంత్ రెడ్డి చాంబర్ వరకు వరకు పాదయాత్ర చేసి మిగిలిన 10,000 మంది రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తే మేము కూడా మీతో కలిసి వస్తామని హితవు పలికారు.రేవంత్ రెడ్డి కనువిప్పు కలిగేలా గజ్వేల్ లో ఉన్న పెండింగ్ పనులు పూర్తిచేసేలా రైతు రుణమాఫీ చేసేలా 180 కోట్లు తిరిగి మంజూరు చేసే వరకు కలిసి పోరాటం చేద్దామని కాంగ్రెస్ పార్టీ నాయకులను తెలిపారు. అంతేకాకుండా ఇక్కడి నుండి ఇరిగేషన్ ఆఫీస్, మరియు ఆర్ అండ్ బి ఎస్ సి ఈఈ ఆఫీసులు కొడంగల్ నుండి గజ్వేల్ కు తిరిగి వచ్చేవరకు సెక్రటేరియట్ ముట్టడించి రేవంత్ రెడ్డికి కనువిప్పు కలిగేలా పాదయాత్ర చేద్దామని సలహా ఇచ్చారు. గత కేసీఆర్ ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న పనుల కోసం నిధులను మంజూరు చేసిందన్నారు కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించి కొడంగల్ కు, తరలించిందన్నారు పెండింగ్లో ఉన్న పనుల పునరుద్ధరణ కోసం నిధుల కోసం సెక్రటేరియట్ ని ముట్టడించి రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేసేంతవరకు మేము మీతో కలిసి వస్తామని మీరు పాదయాత్ర చేసిన ఇంకా ఏ యాత్ర చేసిన మేము మీతో కలిసి వస్తామని హితవు పలికారు. ఈరోజు మీ పార్టీ అధికారంలో ఉంది మీ ప్రభుత్వం ఉంది మీకు దమ్ము ధైర్యం ఉంటే గత ప్రభుత్వం మంజూరు చేసిన 180 కోట్ల రూపాయల నిధులను తిరిగి తీసుకురావాలన్నారు, రుణమాఫీ కానీ 10000 మంది రైతులకు రుణమాఫీ చేయించాలన్నారు, కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ కింద ఉన్న కాలువల నిర్మాణం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఇక్కడి నుండి తరలించుకుపోయిన ఆఫీసులను తిరిగి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఈరోజు మీరు తలపెట్టిన పాదయాత్ర చూస్తా ఉంటే పనిలేని వాళ్లు పిల్లి తలకాయ తిన్నట్టు మీ వ్యవహార శైలి ఉందన్నారు. మీరు ప్రతిపక్షంలో ఉన్నారా లేదా అధికారపక్షంలో ఉన్నారా మీకే అర్థం కావడం లేదని మీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు .కేవలం కేసీఆర్ ను తిడితే పదవులు ఇస్తారని పదవులు వస్తాయని ఆశపడుతూ పాదయాత్రల పేరిట ప్రజలను మోసం చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలనుకుంటే మీకు ప్రజలు బొంద పెడతారని తెలిపారు. కెసిఆర్ పై మాట్లాడే నైతికత మీకు లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సాధకుడు కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనే అభివృద్ధి సంక్షేమంలో నెంబర్ వన్ గా ఉంచిన నాయకుడు కేసీఆర్ అన్నారు. ఒక గజ్వేల్ నియోజకవర్గం లోనే దాదాపు పది సంవత్సరాలలో ?10,000 కోట్ల అభివృద్ధి సంక్షేమ పనులను ప్రజలకు అందించిన ఘనత కెసిఆర్ ది అన్నారు గజ్వేల్ నియోజకవర్గం లో మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ లాంటి నిర్మాణాలు చేసి రైతాంగానికి సాగునిరు అందించారన్నారు, ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణం చేశారన్నారు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేశారన్నారు, పరిపాలన సౌలభ్యం కోసం ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ నిర్మాణం చేశారన్నారు గజ్వేల్ పట్టణం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణం చేశారన్నారు, తెలంగాణకే తలమానికంగా గజ్వేల్ కు మణిహారంగా ములుగులో అగ్రికల్చర్ కళాశాల ఫారెస్ట్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఇంటికి నల్లగా సురక్షితమైన త్రాగునీరు అందించారన్నారు, గజ్వేల్లో మంచి ఆహ్లాదమైన వాతావరణం కోసం అర్బన్ పార్కును ఏర్పాటు చేశారన్నారు , డబుల్ రోడ్ల నిర్మాణం చేశారన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయన్నారు.నీకు దమ్ము ధైర్యం ఉంటే నీ ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి గజ్వేల్ ను అభివృద్ధి చేయలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఏ ఒక్క కొత్త అభివృద్ధి కార్యక్రమానికి కొబ్బరికాయ కొట్టారని ప్రశ్నించారు.గజ్వేల్ అభివృద్ధిని కెసిఆర్ 50 సంవత్సరాలు వరకు ముందుకు తీసుకువెళ్లారన్నారు అలాంటి మహాశక్తి మీద మాట్లాడే నైతిక హక్కు అర్హత కాంగ్రెస్ పార్టీ నాయకులకు పాదయాత్ర చేసిన నాయకులకు లేదని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ప్రతిపక్ష నర్సారెడ్డి ఎక్కడ ఉన్నారో చెప్పాలని తెలిపారు. అధికారం రాగానే పదవుల కోసం పాకులాడుతూ అధిష్టానం దగ్గర మెప్పు పొందడానికి పాదయాత్రని డ్రామాకు తెరలేపారని ఎద్దవా చేశారు గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీకి నాలుగు గ్రూపులు ఉన్నాయని తెలిపారు ఏ గ్రూపు ఎప్పుడు ఎవరిని తిడుతుందో వాళ్లది వాళ్లకే సత్యత లేదని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి గత ఐదు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు మోసం చేసిన విషయం కాంగ్రెస్ నాయకులకు తెలుసు అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు అమలుకొని ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ఇచ్చిందన్నారు వాటిని అమలు చేయాలని చెప్పి రేవంత్ రెడ్డి వరకు పాదయాత్ర పెట్టి వాటిని అమలు చేయించాలని డిమాండ్ చేశారు.నీ బూటకపు పాదయాత్రను ప్రజలు ఎవరు నమ్మరున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు, ప్రజలు మిమ్మల్ని చీకుడుతున్న మీకు బుద్ధి రావడంలేదని మండిపడ్డారు, మీరు పాదయాత్రలు చేసిన మోకాల యాత్రలు చేసిన మీతో ఒరిగేది ఏమీ లేదని తెలిపారు, కెసిఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారని తెలిపారు.మీరు తలపెట్టే పాదయాత్ర కాదు మేము చేసే పాదయాత్రకు మిమ్మల్ని కూడా ఆహ్వానిస్తాం గజ్వేల్లో దాదాపు 10,000 వేల మంది రైతులకు రుణమాఫీ కాలేదు, రైతు భరోసా రాలేదు, మల్లన్న సాగర్ నిర్వాసితులకు 10% ప్యాకేజీలు పెండింగ్లో ఉన్నాయన్నారు వాటి మీద మేము కలెక్టర్ ఆఫీస్ నుంచి సెక్రటేరియట్ రేవంత్ రెడ్డి చాంబర్ వరకు పాదయాత్ర చేస్తామని అప్పుడు మాతో కలిసి రావాలని పిలుపునిచ్చారు, కాంగ్రెస్ ప్రభుత్వం మెడల్ వంచి గజ్వేల్ నుండి తీసుకుపోయిన 180 కోట్ల నిధులను మంజూరు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాడుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అలేటి ఇంద్రసేనారెడ్డి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గుండా రంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పని గట్ల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు కిరణ్ గౌడ్, ఇటిక్యాల సర్పంచ్ శేఖర్, జగదేవపూర్ ఎంపీటీసీ కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి, పీర్ల పల్లి మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ,మాజీ ప్రజా ప్రతినిధులు ,సీనియర్ నాయకులు , కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# ఈటేల రాజేందర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి గజ్వేల్ మండలం నాయకులు బారు అరవింద్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మార్చి,20,(నగర నిజం): మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్ జన్మదిన సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బారు అరవింద్, ఆనంద్ సాయి గౌడ్, సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆలేటి సుమతి, టౌన్ వాయిస్ ప్రెసిడెంట్ మంతూరి మమత, తదితరులు పాల్గొనడం జరిగింది.

నగరనిజం
21 శుక్రవారం,మార్చి,2025

# పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ద బెస్ట్



- విద్యార్థులు కచ్చితంగా వీటిని పాటించండి
- సెయింట్ జూడ్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ పద్మ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20 నగర నిజం : నేటి నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ఉపయక్తమయ్యే పలు సూచనలను వికారాబాద్ సెయింట్ జూడ్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ పద్మ సూచించారు.. పరీక్ష కేంద్రానికి గంట ముందు చేరుకోవాలి. ముందు మీలోని భయాన్ని వీడాలి. ఆందోళన తగ్గించుకోవడానికి తరచుగా నీరు తాగాలి.ప్రతి పరీక్షకు హాల్ టికెట్ స్టేషనరీ పరీక్ష ప్యాడ్ వెంట తీసుకెళ్లాలి. పరీక్ష హాల్లోకి వెళ్లిన తర్వాత రెండు నుండి ఐదు నిమిషాలు కళ్ళు మూసుకుని దీర్ఘ శ్వాస వదలాలి. దీనివల్ల ఒత్తిడి ఆందోళన తగ్గుతుంది. ప్రశ్న పత్రాన్ని 15 నిమిషాలు పూర్తిగా చదివిన తర్వాతనే సమాధానాలు రాయడానికి సిద్ధంగా ఉండాలి. సమాధానాలు రాసేటప్పుడు చదివిన అంశాలను స్పష్టంగా ఆకట్టుకునేలా రాయాలి. కొట్టివేతలు అక్షర దోషాలు లేకుండా చూసుకోవాలి. మూడు గంటల్లో పరీక్ష రాయాల్సి ఉంటుంది. కాబట్టి సమయానుకూలంగా జవాబులు రాయాలి. ఈసారి 24 కేజీల జవాబు పత్రాల బుక్లెట్ ఇస్తారు. నీలం, నలుపు, పెన్నులు మాత్రమే వాడాలి. ఈతర ఎరుపు, పచ్చ పెన్నులు వాడొద్దు. టైటిల్ రాయడానికి స్కెచ్ పెన్నులు వాడొచ్చు.సమాధానం పూర్తయ్యాక పెన్సిల్ తో గీత గీయాలి. ముందుగా బాగా రాయగలిగే సమాధానాలను రాసిన తర్వాత ఆలోచించి రాసే సమాధానాలు తర్వాత రాయాలి. ముఖ్యమైన పదాల కింద పెన్సిల్ తో గీత గీయాలి. ఏ ప్రశ్నకైనా సమాధానాన్ని సొంత మాటల్లో రాయవచ్చు. ప్రశ్నలో ఏమి అడిగారు ఏమి రాయాలి అనే విషయాన్ని మననం తీసుకొని రాయాల్సి ఉంటుంది. సాధ్యమైనంత వరకు అక్షరాలు గుండ్రంగా పెద్దవిగా ఉండేటట్లు చూసుకోవాలి.మీరు రాసే చేతిరాత బాగుంటేనే అత్యధిక మార్కులు పొందగలరని గుర్తుంచుకోవాలి. సైన్స్ లో డయాగ్రమ్స్ ఆకర్షణీయంగా గీయాలి. సోషల్ లో మ్యాప్ పాయింటింగ్ పై దృష్టి పెట్టాలి. పై సూచనలు ప్రతి విద్యార్థి దృష్టిలో పెట్టుకొని పరీక్షలు రాసి మంచి మార్కులతో పాస్ కావాలని విద్యార్థులందరికీ ఆల్ ద బెస్ట్ చెప్పారు.

# ప్రజాప్రభుత్వంలో విద్యారంగం అభివృద్ధికి నోచుకోదా?

- బడ్జెట్ ని సవరించి విద్యారంగ నిధులు పెంచాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి



మేడిపల్లి,మార్చ్20(నగరనిజం):తెలంగాణ రాష్ట్రంలోఅధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంనిన్న ప్రవేశపెట్టినబడ్జెట్లో విద్యారంగానికి కేటాయించిన నిధులు ఏ మాత్రం సరిపోవని, సీఎం రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్నా, విద్యారంగానికి అధిక నిధులుకేటాయించకపోవడం పట్ల తీవ్ర అసహనంవ్యక్తంచేసిన ఎ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి వెంకట్ రెడ్డి.ప్రజా ప్రభుత్వంలోకూడా విద్యారంగంఅభివృద్ధికి నోచుకోకపోవడం సిగ్గు చేటని, వెంటనే ఈ బడ్జెట్ ని సవరించి విద్యారంగానికి అధిక నిధులుకేటాయించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రప్రభుత్వంనిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ వెంటనే బడ్జెట్ ని సవరించి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్లు కనీసం 15% నిధులైన విద్యకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో బోడుప్పల్ కమాన్ వద్ద ప్లకార్డ్ లతో నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా మణికంఠ రెడ్డిమాట్లాడుతూ..... రాష్ట్ర ప్రభుత్వం 3,04,965 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టగా, విద్యారంగానికి కేవలం 23,108 కోట్లు మాత్రమేకేటాయించారని 7.5%నిధులు మాత్రమే విద్యకు కేటాయించిందని,గత బడ్జెట్ కి ఈ బడ్జెట్ కి కేవలం 0.2%నిధులు కేవలం 1816కోట్లు మాత్రమే పెంచారని, ఇవి ఏ మేరకు విద్యారంగ అభివృద్ధికి సరిపోవని,కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో విద్యకు15%నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని, కానీ రెండవ బడ్జెట్ కేటాయింపులో కూడా ఆ హామీ మేరకు అయిన నిధులు కేటాయించకపోవడం సరికాదని, బడ్జెట్ ప్రసంగం లో ఉన్నత విద్య బలోపేతం ప్రభుత్వయూనివర్సిటీల అభివృద్ధి ఊసే లేదని,ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు ప్రతిష్టాత్మకంగా చేస్తున్నామని 11వేల కోట్లుకేటాయించామని చెపుతున్నారని, ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవి,గురుకులాలు మోడల్ స్కూల్,మైనార్టీ స్కూళ్ళ ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ డిగ్రీ కళాశాలల్లో మౌలిక వసతులకు ప్రత్యేక నిధులు ఊసే ఎత్తకుండా,సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు,అద్దె భవనాల్లో నిర్వహణలో ఉన్న వాటికి కొత్త భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం సరికాదని,ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలే 8000కోట్లు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామని చెప్పారని వాటి గురించి బడ్జెట్ లో ప్రస్తావన లేదని, మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుపై ప్రకటన దానికి నిధుల కేటాయింపు పై బడ్జెట్ లో మాటకూడా లేదని,బిఆర్ఎస్ పాలనలో విద్యారంగం నిర్వీర్యం అయిందని నిధుల కేటాయింపు లేదని కాంగ్రెస్ ప్రజా పాలనలో విద్యాశాఖ రేవంత్ రెడ్డివద్ద ఉంది కాబట్టి నిధులు అధికంగా విద్యా శాఖకు వస్తాయని ఆశిస్తే కాంగ్రెస్ కూడా విద్యను నిర్వీర్యం చేసే విధంగా నిధుల కేటాయింపు చేసిందని వెంటనే బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన నిధులను సవరించి విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయించేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షుడు చిన బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు తల్లోజు హరీష,నాయకులు,బన్నీ,అరవింద్,కృష్ణ,వెంకట్,సైదులు,గురు ప్రసాద్ ,రాజుతదితరులుపాల్గొన్నారు.

# నేడు 10వ తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్

- విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు స్కేళ్ళు పంపిణీ చేసిన
- వనపర్తి జిల్లా బిసి విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు హేమవర్ధన్ నాయుడు



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 20 (ప్రతినిధి ఎర్రమను బాలరాజు)వనపర్తి జిల్లాలోని గోపాల్ పేట పానగల్, పెద్దమందడి, కోత్తకోట వివిద ప్రాంతాలలో గల గురువారం నాడు ప్రభుత్వ పాఠశాలలో మరియు హస్టల్ విద్యార్థులకు పరిక్ష సామాగ్రిని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా హేమవర్ధన్ నాయుడు మాట్లాడుతూ పదవతరగతి పరీక్షలను భయానికి, ఒత్తిడికి గురికాకుండా స్వేచ్ఛగా సంతోషంగా ఆత్మవిశ్వాసంతో ప్రశాంత వాతావరణంలో పరిక్షలు రాని మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావడంతో చదువుతో ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తూ కొందరి జీవితాలు చరిత్ర కోసం ఎదురు చూస్తాయి కొందరి జీవితాలు కోసం చరిత్రే ఎదురు చుస్తుంది కాని కొన్ని జీవితాలే చరిత్రతాలాయి మంచి ఆలోచనలే ప్రేరణలు అవుతాయి మంచి ప్రేరణలే పునాదులు అవుతాయి మంచి పునాదులే చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోతాయి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శివ కృష్ణ , రమేష్ కేఎన్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ లలిత పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రుక్మేందర్ మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హస్టల్ వార్డెన్స్ అత్యధిక సంఖ్యలో పదవ తరగతి రాసే విద్యార్థులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా ఓటర్ల జాబితా ధృవీకరణపై సమీక్ష సమావేశం



రంగారెడ్డి / నగర నిజం : రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో గురువారం ఓటర్ల జాబితా నిరంతర ధృవీకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, డిఆర్ఓ సంగీత నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి సూచనల మేరకు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలు, బూత్ లెవల్ అధికారుల నియామకం తదితర అంశాలను వివరించారు. యల్బీనగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవేళ్ల, షాద్‌నగర్, కల్వకుర్తి, ఇబ్రహింపట్నం నియోజకవర్గాల్లో 1065 గ్రామీణ పోలింగ్ కేంద్రాలు, 2436 పట్టణ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మొత్తం 3501 బూత్ లెవల్ అధికారులను ఇప్పటికే నియమించినట్లు తెలిపారు. లింగ ప్రాతిపాదికన మార్చి 20, 2025 నాటికి జిల్లాలో మొత్తం 36,75,050 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరిలో పురుషులు 18,89,115, మహిళలు 17,85,501, ట్రాన్స్‌జెండర్లు 434 మంది ఉన్నారని వెల్లడించారు. ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన క్లియర్ చేయాల్సిన అవసరం ఉందని, గతంలో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చుల నివేదికలు ఇంకా సమర్పించని వారు వెంటనే అందజేయాలని ఆదేశించారు. లేటుగా అందజేసిన వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. అదే సమయంలో రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్లను త్వరగా నియమించాలని, సంబంధిత వివరాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు ) అందజేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ, బీఎస్పీ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రుచికరమైన మటన్ అండ్ చికెన్ హలీమ్‌కు కేంద్రంగా బిగ్ బావార్చి రెస్టారెంట్ హలీం సెంటర్



హస్తినాపురం/నగర నిజం : హస్తినపురం సాగర్ రోడ్ లో గల బిగ్ బావార్చి రెస్టారెంట్ డైరెక్టర్ మొహమ్మద్ యూసుఫ్ నేతృత్వంలో రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసిన హలీం సెంటర్ లో రుచికరమైన మటన్ అండ్ చికెన్ హలీం లభిస్తుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ మొహమ్మద్ యూసుఫ్ మాట్లాడుతూ మా వద్ద అనుభవం గల చెఫ్స్ తో సరికొత్త రుచితో, ప్యూర్ నెయ్యితో, సేంద్రియ మసాలా దినుసులతో, కాజు పిస్తా మిశ్రమాలతో తయారైన మటన్ అండ్ చికెన్ హలీం అందుబాటు ధరల్లో లభిస్తుందని తెలిపారు. ప్యూర్ మటన్ తో తయారు చేయబడిన హలీం మా వద్ద లభిస్తుందని ఎలాంటి వదంతులను నమ్మొద్దని అన్నారు. అదే విధంగా హలీంతో పాటు మా వద్ద అన్ని రకాల బిర్యాని, మంది, ఇరానీ చాయ్, స్నాక్స్, బేకరీ ఐటమ్స్ సరికొత్త రుచులతో లభిస్తాయని అన్నారు. గత ఎనిమిదేళ్ల నుండి ఇక్కడ హలీం విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. కావున పరిసర ప్రాంత ప్రజలు ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మా రుచులను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 7702555152నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

# అర్హులైన ప్రతి నిరుద్యోగికి రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలి

- తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి



నాగర్ కర్నూలు జిల్లా:నగర నిజం మార్చి 20 కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలలో బీసీలకు 42% రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడం, అదే రకంగా ముఖ్యంగా రాజీయ్ యువ వికాసం పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు పథకం అమలు చేసి నాలుగు లక్షల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేశారు. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు తీసుకుని నిర్ణయం చాలా సంతోషకరమైన విషయం కాబట్టి? ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను నిరుపేద కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని రాజీవ్ యువ వికాసం పథకం కింద ఒక నియోజకవర్గానికి వచ్చేసి 5000 మంది లబ్ధిదారులకు 75 యూనిట్లు మంజూరు చేయడం, చాలా హర్షించదగ్గ విషయమని అదే రకంగా ఆన్లైన్లో అప్లై చేసుకున్న లబ్దిదారులను దృష్టిలో పెట్టుకొని వారికి యూనిట్ల పరంగా ఇవ్వకుండా వారికి అమౌంట్ కేటాయిస్తే వాళ్ళు కచ్చితంగా సెకండ్ హ్యాండ్ ఆటోలు గానీ, ట్రా లీ,ఆటోలు గాని తీసుకుని జీవనం కొనసాగిస్తారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఒక ప్రకటనలో తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు డీకే మాదిగ విజ్ఞప్తి చేశారు. కాబట్టి బడుగు బలహీన వర్గాల ప్రజలకు కచ్చితంగా రాజీవ్ యువ వికాసం కింద పథకాలు అమలు చేయాలని ఇందులో రాజకీయ నాయకుల జోక్యం లేకుండా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని, గౌరవ శ్రీ"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి డీకే మాదిగ వినయపూర్వకంగా మరీ మరీ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా దళిత నాయకులు శీలం వెంకటేష్ పశువుల కుమార్ పాల్గొన్నారు

# సురంగల్ బంగారు మైసమ్మ గుడి ఆధునీకరణ

- అమ్మవారికి మొక్కులు మొక్కందే పనులు ప్రారంభించని రైతులు
- బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు గడ్డం అంజిరెడ్డి



మొయినాబాద్ మార్చ్, 20 (నగర నిజం)అమ్మవారికి మొక్కులు మొక్కందే పనులు ప్రారంభించని రైతులు గురువారం నాడు మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సురంగల్ లో పురాతన బంగారు మైసమ్మ గుడి వ్యవసాయ రైతులు కొంగు బంగారంగా కొలిచే బంగారు మైసమ్మ గుడి నిర్మాణ పనులు చేపట్టారు ఈ సందర్భంగా సురంగల్ బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు గడ్డం అంజి రెడ్డి, మీడియాతో యలాల విజయభాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అన్నారు భక్తి మార్గంలో నడవాలని వారు సూచించారు, అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ గ్రామస్తులపై రైతులపై ఉండాలని కోరుకున్నారు గత దశాబ్దాల కాలం నుండి రైతులు ఏ పంట వేసిన మొదటిగా అమ్మవారికి మొక్కి ఆశీర్వాదంతో పంట పొలాలు సాగు చేసుకుంటూ వస్తున్నమని నాటులు మొదలైనప్పటి నుంచి కోతల వరకు కూడా అమ్మవారిని దర్శించుకుంటూ పొలం పనులకు వెళ్తామని రైతులు వారు అన్నారు అమ్మవారికి నూతన గుడి ఏర్పాటు చేయడం ఎంతో సంతోషదాయకమని అన్నారు ఈ కార్యక్రమంలో కందికొండ మల్లేష్ గౌడ్, బేగరి రాజు,ఎలాగని శ్రీనివాస్ గౌడ్,ఎలాగని అశోక్ గౌడ్, దుర్గం నాగేశ్వర్ యాదవ్,ముద్దాపురం దేవేందర్ గౌడ్, ఎలాగని శ్రీకాంత్ గౌడ్, ఎలాగని బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు రాష్ట్రంలోనే చారిత్రాత్మక

- సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొక్క బాలకృష్ణారెడ్డి



మొయినాబాద్ మార్చ్ 20( నగర నిజం) ఎస్సీ వర్గీకరణ సామాజిక న్యాయానికి పునాది ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మకమని సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బొక్క బాలకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం పెంచడం ఎన్నో ఏళ్ల ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిషారం చూపడం తెలంగాణ రాష్ట్రంలో చరిత్రాత్మకమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తూ ప్రజల్లో దూసుకెళ్తుంటే ఓర్వలేక ఆయా పార్టీలు విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో దశాబ్దాలుగా ఉద్యమాలు జరిగాయని గుర్తు చేశారు. రాజ్యాంగ ధర్మాసనం చెంతకు ఈ కేసు వచ్చినప్పుడు మంత్రి దామోదర రాజనర్సింహ్మాతో పాటు ఎస్సీ ఎమ్మెల్యేలను ఢిల్లీకి పంపించి న్యాయపరమైన సమస్యలు తొలగించేందుకు సమస్యల చిక్కులను తొలగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్రెడ్డి ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. సుప్రీం కోర్టు తీర్పు అనంతరం ఈ అంశంపై ఏకసభ్య కమిషన్ను నియమిస్తు ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారన్నారు. బీసీలకు విద్యా సంస్థల్లో ప్రవేశాలు, నియామకాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ అసెంబ్లీలో ఆమోదం తెలపడం చరిత్రాత్మక ఘట్టమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని ప్రజాపాలన ద్వారా పేద ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచేందుకు అందరం సమిష్టిగా కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ యువ వికాసం ద్వారా లక్ష నుంచి మూడు లక్షల వరకు నిరుద్యోగులకు రుణాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. నిరుద్యోగ యువకులు రాజీవ్ యువ వికాసం ధరఖాస్తు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు.

# తార్నాక విభాగం కార్పొరేటర్ అభ్యర్థి గీత దయాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదానికి తార్నాకలో హర్షాతిరేకాలు





సికింద్రాబాద్ /నగర నిజం : సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 31 ఏళ్లుగా రాజీలేని పోరాటం ఫలితంగా ఈ బిల్లు తెలంగాణ శాసనసభలో ఆమోదం పొందిందని మాదిగ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాదిగ సేవా పరిషత్ (ఎం ఎస్ పి) హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కుమార్ షాన్ మాదిగ మరియు వీరబాబు మాదిగ ఆధ్వర్యంలో తార్నాక విభాగంలోని శాంతినగర్ చౌరస్తా, ఇసుక బాయ్ చౌరస్తా, లాలాపేట్ చౌరస్తా, తార్నాక చౌరస్తాలో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించారు. తదనంతరం తార్నాక చౌరస్తాలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, బాణాసంచాలు కాల్చి మిఠాయిలు పంచుతూ విజయోత్సవ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తార్నాక విభాగం కార్పొరేటర్ అభ్యర్థి గీత దయాకర్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డప్పు మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ చట్టం ఆమోదానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు, వివిధ సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ అమరవీరుల త్యాగాలు ఉద్యమ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు దోహదం చేశాయని, వారి సేవలను స్మరించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ప్రభాకర్ మాదిగ, జనయ్య యాదగిరి మాదిగ, బిక్షపతి మాదిగ, స్వామి మాదిగ, కిరణ్ మాదిగ, అశోక్ మాదిగ, విజయ్ మాదిగ, కుమార్ మాదిగ, రమేష్ మాదిగ, సౌలు మాదిగ, సుధాకర్ మాదిగ, గౌతం మాదిగ, గిరి మాదిగ, అనసూయమ్మ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగల కృతజ్ఞతలు

- మంత్రి వర్యులు మాదిగల బాంధవుడు దామోదర రాజనర్సింహ ను ఘనంగా సన్మానించిన తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల రాము మాదిగ



నగర నిజం/ హైదరాబాద్:ఎస్ సి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం తెలిపిన సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ సంఘాల ముఖ్యులతో అసెంబ్లీ లో సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం, తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ఎస్సీ వర్గీకరణ సబ్ కమిటీ వైస్ చైర్మన్, దామోదర్ రాజనర్సింహ ను ఘనంగా సన్మానించి మాదిగల చిరకాల స్వప్నం సహకారమైన సందర్భంగా, మాదిగల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, తెలంగాణ దండోరా నాయకులు పాల్గొని మంత్రిని సన్మానించారు.

# మలబార్ గోల్డ్ , డైమండ్స్ విస్తరణ మార్చిలో 12 కొత్త షోరూమ్‌లు

హైదరాబాద్, మార్చి ,20 ,2025 /నగర నిజం : ప్రపంచంలోనే ప్రముఖ ఆభరణాల వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్ డైమండ్స్, భారతదేశంలో తన ఉనికిని మరింత బలోపేతం చేసేందుకు 2025 మార్చి నెలలో 12 కొత్త షోరూమ్‌లను ప్రారంభించనుంది. ఈ తాజా విస్తరణతో, 13 దేశాలలో 391 షోరూమ్‌లతో మలబార్ గ్లోబల్ నెట్‌వర్క్ మరింత విస్తరించనుంది.

**• కొత్తగా ప్రారంభించనున్న షోరూమ్‌లు**

ముంబై (పన్వెల్), పూణే (సింహగడ్ రోడ్), ఒడిశా (బ్రహ్మపూర్, సౌభాగ్య నగర్), జార?ండ్ (ధన్‌బాద్), కర్ణాటక (హొస్పేట్, నాగర్‌భావి, చిత్రదుర్గ), ఆంధ్రప్రదేశ్ (నంద్యాల, అమలాపురం, మచిలీపట్నం), ఉత్తర్ ప్రదేశ్ (వారణాసి) ప్రాంతాలలో ఈ షోరూమ్‌లు ప్రారంభమవుతున్నాయి.

**• పెట్టుబడులు నియామకాలు**

ఈ విస్తరణలో భాగంగా మలబార్ గ్రూప్ రూ. 600 కోట్లు పెట్టుబడి పెట్టగా, 406 మంది ఉద్యోగులను నియమించింది. మలబార్ గోల్డ్ డైమండ్స్ 2025లో 60 కొత్త షోరూమ్‌లను ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. 2025 ఏప్రిల్‌లో మిడిల్ ఈస్ట్, యూకే, కెనడాలో 5 కొత్త షోరూమ్‌లు ప్రారంభించనున్నట్లు ప్రకటించింది.

**• బ్రాండ్ ప్రచారం వినియోగదారుల నమ్మకం**

బ్రాండ్ అంబాసిడర్ జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి వినియోగదారుల అవగాహన ప్రచారాన్ని మలబార్ ప్రారంభించింది. స్థిరమైన వ్యాపార పద్ధతులు, హాల్‌మార్క్ చేసిన ఆభరణాలు, ధృవీకరించబడిన సహజ వజ్రాలపై నమ్మకాన్ని పెంచేందుకు ఈ ప్రచారం దోహదపడనుంది.

**• మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రామిసెస్**

పారదర్శక ధరల విధానం
జీవితకాల ఉచిత నిర్వహణ సేవలు
100% ధృవీకరణ




పాత బంగారం , వజ్రాల 100% మార్పిడి విలువ
28-పాయింట్ల నాణ్యత పరీక్షలు %ఆ% ఉచిత బీమా సేవలు

**• సామాజిక సేవా కార్యక్రమాలు**

మలబార్ గ్రూప్ 'హంగర్ ఫ్రీ వరల్డ్' ప్రాజెక్ట్ ద్వారా భారతదేశం, ఆఫ్రికాలో లక్షలాది మందికి ఆహారం అందిస్తోంది. విద్య, మహిళా సాధికారతకు మద్దతుగా 581 మైక్రో లెర్నింగ్ సెంటర్ల ద్వారా వేలాది మంది పిల్లలకు విద్యను అందిస్తోంది.

**• మలబార్ గోల్డ్ , డైమండ్స్ - ప్రపంచ విస్తరణ**

1993లో స్థాపించబడిన మలబార్ గ్రూప్, 6.2 బిలియన్ డాలర్ల వార్షిక టర్నోవర్‌తో ప్రపంచంలోనే 6వ అతిపెద్ద ఆభరణాల రిటైలర్‌గా ఎదిగింది. యూఏఈ, యూఎస్ఏ, యూకే, కెనడా, ఆస్ట్రేలియాలో విస్తరించిన మలబార్, వినియోగదారులకు ఆన్‌లైన్ షాపింగ్ సౌకర్యాన్ని కూడా అందిస్తోంది.

# కదిలిన అధికార యంత్రాంగం



తుర్క యాంజాల్/ నగర నిజం : తుర్క యాంజాల్ నియోజకవర్గంలోని మాసాబ్ చెరువు ఆక్రమణలపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. గత ప్రభుత్వ హయాంలో చెరువును అక్రమంగా పూడ్చేశారని మండిపడ్డ ఆయన, దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రశ్నించారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే లేవనెత్తిన అంశంపై వెంటనే స్పందించిన అధికారులు, మాసాబ్ చెరువులో అక్రమంగా పూడ్చిన మట్టిని తొలగించే చర్యలు ప్రారంభించారు. హైడ్రా యంత్రాలతో చెరువు పూడికతీత చేపట్టినట్లు సంబంధిత శాఖ వెల్లడించింది. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే సమస్యపై పోరాడిన ఎమ్మెల్యే రంగారెడ్డి, అప్పట్లో అధికారంలో ఉన్న వారు ప్రజలను మభ్యపెట్టారని ఆరోపించారు. ఆ సమయంలో పీడి యాక్ట్ అంటూ భయపెట్టిన వారు, నేడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కేవలం 10 నిమిషాల ప్రసంగంతో అసెంబ్లీలో హోరెత్తించిన ఎమ్మెల్యే, తన నియోజకవర్గం సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రజా గొంతుకగా నిలుస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# టెన్త్ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

- పరీక్షల వేళ ఒత్తిడిని, భయాన్ని అధిగమించాలి
- ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే చక్కటి తరుణమిది
- టెన్త్ విద్యార్థులకు దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి సూచన



ఇబ్రహీంపట్నం, మార్చి 20 ( నగరనిజం ) : పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో అత్యున్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ తట్టి అన్నారం తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు గురువారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... విద్యార్థి జీవితంలో పదవ తరగతి తొలిమెట్టు లాంటిదని అన్నారు. విద్యార్థులకు నేడు ప్రారంభం కానున్న పదవ తరగతి బోర్డు ఎగ్జామ్స్ లో సత్ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. నిర్ణీత సమయంలో ఎలాంటి ఒత్తిడి, ఆందోళనలకు లోనవకుండా ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయాలని వారు విద్యార్థులకు సూచించారు. ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే శుభతరుణమిదని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులై విజయకేతనం ఎగురవేయాలన్నదే తమ అభిమతమని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి మెరుగైన ఫలితాల్ని సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, తల్లిదండ్రుల కలల్ని సాకారం చేయాలని వారు సూచించారు. ఎలాంటి ఒత్తిడీ, భయం లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయాలని విద్యార్థులకు వారు సూచించారు. మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం టెన్త్ విద్యార్థులకు దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# పదవ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి

- పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (163) సెక్షన్ అమలు
- జిల్లాలో మొత్తం (68) పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- పది వార్షిక పరీక్షలకు మొత్తం (10,388) మంది విద్యార్థుల హాజరు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్, బ్యూరో /నగర నిజం: 20 మార్చి-2025జిల్లాలో పదవ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం హవేలీ ఘన్పూర్ మండలం సర్దన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పది పరీక్షలకు (68) సెంటర్లలో (10,388) మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. 03 ఫ్లైయింగ్ స్క్వాడ్. (17) సిట్టింగ్ స్క్వాడ్ లు, (68) చీఫ్ సూపరింటెండెంట్ లు, (70) డిపార్ట్మెంటల్ అధికారులు, 590 మంది ఇన్విజిలేటర్స్ నియమించామన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం, ఒక ఆశా ఉంటారని, ఫ్లయింగ్ స్క్వాడ్ లు రెండు బృందాలుగా, ఒక్కో బృందంలో ముగ్గురు చొప్పున, ఆ ఆరుగురిలో ఇద్దరు రెవెన్యూ నుంచి, ఇద్దరు విద్యా శాఖ నుంచి, ఇద్దరు పోలీసులు ఉంటారన్నారు. మూడు రూట్లలో ముగ్గురు రూట్ అధికారులను కేటాయించామని వెల్లడించారు.పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన ఆయా రూట్లలో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు, ఔషధాలు, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్ లు సరిపడా అందుబాటులో ఉండాలని, పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఎవరికీ కూడా మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతి లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా పరీక్ష ప్రశ్న పత్రాలను, ఓఎంఆర్ షీట్ ల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని, పరీక్ష పూర్తయిన తర్వాత సంబంధిత జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ నిర్దేశిత ప్రాంతాలకు పోస్టల్ అధికారులు చేరవేయాలని సూచించారు.అనంతరం విద్యార్థులు తమ సందేహాల నివృత్తికి-జిల్లా విద్యా కార్యాలయాల్లో 9491676947, 9502494882! కంట్రోల్ రూం నంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళలే టార్గెట్ , జ్యోతిష్యం పేరుతో మహిళలను బ్లాక్ మెయిల్, జాగ్రత్త

- ఎస్పీ ఉదయ్ కుమార్ ఐపిఎస్.



మెదక్ బ్యూరో/నగర నిజం: 20.03.2025మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వేములవాడ జిల్లా అనుపురం గ్రామానికి చెందిన బుడగ జంగం బొమ్మెర బాపు స్వామి అలియాస్ శివ స్వామి జ్యోతిష్యం చెబుతూ ఆరోగ్యం మెరుగు పేరిట పలు పూజలు చేస్తుండేవాడు. మెదక్ జిల్లాతో పాటు పలు ప్రాంతాల్లో తిరుగుతూ వేములవాడకు చెందిన జ్యోతిష్యం శివ స్వామి పేరిట విజిటింగ్ కార్డు పంచుతూ సంచరిస్తున్నాడు.అతను నిమ్మ కాయ, పసుపు, కుంకుమ వాసనలు చూపిస్తూ నీటిలో నిద్ర మాత్రలు కలిపి తాగించేవాడు. సదరు మహిళ స్పృహ కోల్పోయిన తర్వాత ఆమెను శారీరకంగా అనుభవించి మొబైల్ లో వీడియోలు తీసేవాడు. కొన్ని రోజుల తర్వాత మహిళలకు ఫోన్ చేసి నగ్నంగా ఉన్న వీడియోలు ఉన్న విషయం చెప్పి బ్లాక్ మెయిల్ చేసేవాడు అని . దీనితో మహిళల ఆర్థిక స్తోమతను బట్టి వేల నుంచి లక్షలు డిమాండ్ చేసి వసూల్ చేశాడు. ఇతర జిల్లాల్లో కూడా ఇదే విధంగా జ్యోతిష్యం పేరుతో వసూలు చేసిన చరిత్ర స్వామికి ఉన్నట్టు గుర్తించం అని అన్నారు.అధునాతన ఐ ఫోన్, బైక్ వినియోగం లాంటి రాజభోగాలు అనుభవిస్తున్నాడు. బాపు స్వామి చేస్తున్న బ్లాక్ మెయిల్ వ్యవహారం బాధితుల నుంచి పోలీసులకు సమాచారం రావడంతో నిఘా పెట్టి నర్సాపూర్ లో స్వామిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ జరిపి అతని మొబైల్ ఫోన్ లో మహిళల నగ్న వీడియోలు, బ్లాక్ మెయిల్ చేసి వసూల్ చేసిన ఆన్ లైన్ వివరాలను పోలీసులు గుర్తించారు. అతడి వద్ద మంత్రాలకు సంబంధించిన సామాగ్రితో పాటు షర్ప కోల, పసుపు, కుంకుమ, గజ్జెలు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.జ్యోతిష్యం పేరిట వచ్చే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్ గారు తెలిపారు. ఏడవ తరగతి చదివిన స్వామి లాంటి వారు ఆరోగ్యం ఎలా బాగు చేస్తాడని గుర్తించాలన్నారు. మంత్రాలు, జ్యోతిష్యం లాంటివి నమ్మి మోసపోవద్దని, ఈలాంటి వారు గ్రామాలకు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ ప్రెస్ మీట్ లో నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి , డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మధుసూదన్ గౌడ్ , తదితరులు ఉన్నారు.

# మొండిగౌరెల్లి రైతుల పోరాటానికి అండగా నిలబడతాం

- జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- నాడు భూములు తిరిగి ఇస్తామని చెప్పి నేడు లాక్కుంటారా ?



ఇబ్రహీంపట్నం, మార్చి 20 ( నగరనిజం ) : యాచారం మండల పరిధిలోని మొండిగౌరెల్లి గ్రామంలో పారిశ్రామిక పార్క్ పేరుతో భూసేకరణకు సంబంధించి విడుదలైన నోటిఫికేషన్‌ను వెంటనే రద్దు చేయించాలని ఆ గ్రామ రైతులు రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డిని తమ యొక్క నివాసంలో కలిసి కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రజల అభిప్రాయం తీసుకోకుండా, ఏకపక్షంగా భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని రైతులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ... మొండిగౌరెల్లి గ్రామ భూ సేకరణ నోటిఫికేషన్ రద్దుకు పోరాడుతున్న రైతులకు అండగా ఉంటామని చెప్పారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టర్, ఇబ్రహీంపట్నం ఆర్డీవోతో చర్చించినట్లు పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే రైతులకు వారి భూములు తిరిగి ఇస్తామని చెప్పిన వారు నేడు భూములు లాక్కోవడమేమిటని ప్రశ్నించారు. రైతుల భూములు లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. వెంటనే భూ సేకరణను ప్రభుత్యం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతులతో కలిసి ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తూ వెంకటరమణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బాషా, గ్రామస్థులు మేకల యాదగిరి రెడ్డి, మర్రిపల్లి అంజయ్య యాదవ్, బండిమీద కృష్ణ, తాండ్ర రవీందర్, సంగేమ్ రవి, కుంచరాపు సందీప్ రెడ్డి, ఏడెల్లి యాదయ్య, మాధం జంగయ్య, గుర్రం భాస్కర్ రెడ్డి, ఎలిమినేటి ప్రతాప్ రెడ్డి, మర్రిపల్లి బాలరాజు, నక్క బాలరాజ్, ఎలిమినేటి శ్రీనివాస్ రెడ్డి, కుంటి పాండు యాదవ్, పోరెడ్డి జంగారెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, ఎట్టి యాదయ్య, మరోజు శ్రీనివాస్ చారి, కట్టెల కృష్ణయ్య, బడే కుమార్, శ్రీనివాస్ గుప్తా, మేతరీ లక్ష్మయ్య, కట్టెల సత్యనారాయణ, మొగిలి శ్రీకాంత్ రెడ్డి, కుంచరాపు ప్రవీణ్ రెడ్డి, గుడాల వెంకటేష్, చాకలి సత్తయ్య, బోరిగ గాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంకెల గారడిలా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్

- విద్యారంగానికి 7.5 శాతం నిధులు కేటాయించడం సిగ్గుచేటు
- బీఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్

**ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో బడ్జెట్ ప్రతులు దహనం**




ఇబ్రహీంపట్నం, మార్చి 20 ( నగరనిజం ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీలాగా ఉందని బీఆర్ఎస్వి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి.రాజ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో విద్యారంగంపై సవతితల్లి ప్రేమ చూపుతోందని మండిపడ్డారు. అసెంబ్లీ సాక్షిగా విద్యారంగానికి 7.5 శాతం నిధులు కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా పి.రాజ్ కుమార్ మాట్లాడుతూ... బడ్జెట్ లో విద్యారంగానికి 7.5 శాతం నిధులను మాత్రమే కేటాయించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవతితల్లి ప్రేమ చూపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బడ్జెట్ లో విద్యారంగానికి రూ.21389 వేల కోట్లు కేటాయిస్తే, నేడు రూ.23,108 వేల కోట్లు కేటాయించిందన్నారు. దేశంలో రాజస్థాన్, ఢిల్లీ లాంటి రాష్ట్రాల విద్యపై 20 శాతం పైగా ఖర్చు పెడుతుంటే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యపై పెట్టే ఖర్చు కేవలం 7 శాతం దాటలేకపోతున్నదని ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని ప్రగల్బాలు పలికి, నేడు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గం అన్నారు. విద్యారంగంలో సమూల మార్పులు తెస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగానికి అభివృద్ధికి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై సవతితల్లి ప్రేమ చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరం బడ్జెట్ లో కేవలం 7.3 శాతమే నిధులు కేటాయించి వాటిని పూర్తిగా కూడ విడుదల చేయలేదని అన్నారు. కేవలం అరకొర నిధులు కేటాయించి చేతులు దులుపుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో 90 శాతం మంది విద్యార్థులు ఎస్సీ, బీసీ, ఎస్టీ బలహీన వర్గాల విద్యార్థులే ఉన్నారని, వారందరూ కూడా స్కాలర్షిప్స్ మీద ఆధారపడి విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. వెంటనే ప్రభుత్వం విద్యకు బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే బీఆర్ఎస్వి విద్యార్థి విభాగం ఉద్యమిస్తుందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నియోజకవర్గ ప్రచార కార్యదర్శి చింతకింది వీరేష్ ముదిరాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కానుగుల మహేష్, సూరం భగీరత్ సాగర్, ఏర్పుల ప్రసాద్, పల్లాటి వినోద్, విష్ణు, కొంద్రు రవి, ఉదయ్, వంశీ, శివ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

- పరీక్షల వేళ ఒత్తిడిని, భయాన్ని అధిగమించాలి
- ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే చక్కటి తరుణమిది
- టెన్త్ విద్యార్థులకు మంచిరెడ్డి నర్సింహా రెడ్డి సూచన



ఇబ్రహీంపట్నం, మార్చి 20 ( నగరనిజం ) : పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో అత్యున్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఎస్వీ ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ మంచిరెడ్డి నర్సింహా రెడ్డి ఆకాంక్షించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... విద్యార్థి జీవితంలో పదవ తరగతి తొలిమెట్టు లాంటిదని అన్నారు. విద్యార్థులకు నేడు ప్రారంభం కానున్న పదవ తరగతి బోర్డు ఎగ్జామ్స్ లో సత్ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. నిర్ణీత సమయంలో ఎలాంటి ఒత్తిడి, ఆందోళనలకు లోనవకుండా ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయాలని వారు విద్యార్థులకు సూచించారు. ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే శుభతరుణమిదని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులై విజయకేతనం ఎగురవేయాలన్నదే తమ అభిమతమని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి మెరుగైన ఫలితాల్ని సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, తల్లిదండ్రుల కలల్ని సాకారం చేయాలని వారు సూచించారు. ఎలాంటి ఒత్తిడీ, భయం లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయాలని విద్యార్థులకు వారు సూచించారు. మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం టెన్త్ విద్యార్థులకు మంచిరెడ్డి నర్సింహా రెడ్డి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# టెన్త్ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

- పరీక్షల వేళ ఒత్తిడిని, భయాన్ని అధిగమించాలి
- ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే చక్కటి తరుణమిది
- టెన్త్ విద్యార్థులకు కాకుమాను సునీల్ సూచన



ఇబ్రహీంపట్నం, మార్చి 20 ( నగరనిజం ) : పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో అత్యున్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్ ఆకాంక్షించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... విద్యార్థి జీవితంలో పదవ తరగతి తొలిమెట్టు లాంటిదని అన్నారు. విద్యార్థులకు నేడు ప్రారంభం కానున్న పదవ తరగతి బోర్డు ఎగ్జామ్స్ లో సత్ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. నిర్ణీత సమయంలో ఎలాంటి ఒత్తిడి, ఆందోళనలకు లోనవకుండా ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే శుభతరుణమిదని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులై విజయకేతనం ఎగురవేయాలన్నదే తమ అభిమతమని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి మెరుగైన ఫలితాల్ని సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, తల్లిదండ్రుల కలల్ని సాకారం చేయాలని వారు సూచించారు. ఎలాంటి ఒత్తిడీ, భయం లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయాలని విద్యార్థులకు వారు సూచించారు. మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం టెన్త్ విద్యార్థులకు కాకుమాను సునీల్ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# ఘనంగా ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు




ఇబ్రహీంపట్నం, మార్చి 20 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నంలో ఈటెల రాజేందర్ ముదిరాజ్ యొక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గంట భిక్షపతి ముదిరాజ్ మాట్లాడుతూ... రాజేందర్ విద్యార్థి, ఉద్యమ నాయకుడు, సామాజిక మార్పు కోరే వ్యక్తి, సబండవర్గాల ఆశాజ్యోతి, పేదల పక్షపాతి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావడానికి సబండ వర్గాలు సంఘటితం కావాలని అన్నారు. ఈటెల రాజేందర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు జిలమోని రవీందర్, నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నాయకులు యారా కృష్ణ, యాదవ సంఘం నాయకులు మావిళ్ళ వెంకటేష్, సుధాకర్, నియోజకవర్గ ముదిరాజ్ సంఘం పెద్దలు పిడుగు నరసింహ, యారా మహేందర్, దాసరమోని నాగేష్, కానమోని నరేందర్, సుధాకర్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

- పరీక్షల వేళ ఒత్తిడిని, భయాన్ని అధిగమించాలి
- ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే చక్కటి తరుణమిది
- టెన్త్ విద్యార్థులకు మాజీ జెడ్పీటీసీ పొట్టి ఐలయ్య సూచన



ఇబ్రహీంపట్నం, మార్చి 20 ( నగరనిజం ) : పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో అత్యున్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పీటీసీ పొట్టి ఐలయ్య ఆకాంక్షించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... విద్యార్థి జీవితంలో పదవ తరగతి తొలిమెట్టు లాంటిదని అన్నారు. విద్యార్థులకు నేడు ప్రారంభం కానున్న పదవ తరగతి బోర్డు ఎగ్జామ్స్ లో సత్ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. నిర్ణీత సమయంలో ఎలాంటి ఒత్తిడి, ఆందోళనలకు లోనవకుండా ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే శుభతరుణమిదని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులై విజయకేతనం ఎగురవేయాలన్నదే తమ అభిమతమని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి మెరుగైన ఫలితాల్ని సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, తల్లిదండ్రుల కలల్ని సాకారం చేయాలని వారు సూచించారు. ఎలాంటి ఒత్తిడీ, భయం లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయాలని విద్యార్థులకు వారు సూచించారు. మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం టెన్త్ విద్యార్థులకు పొట్టి ఐలయ్య ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# టెన్త్ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

- పరీక్షల వేళ ఒత్తిడిని, భయాన్ని అధిగమించాలి
- ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే చక్కటి తరుణమిది
- టెన్త్ విద్యార్థులకు చెనమోని రమేష్ ముదిరాజ్ సూచన



ఇబ్రహీంపట్నం, మార్చి 20 ( నగరనిజం ) : పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో అత్యున్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని ఆదిభట్ల మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెనమోని రమేష్ ఆకాంక్షించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... విద్యార్థి జీవితంలో పదవ తరగతి తొలిమెట్టు లాంటిదని అన్నారు. విద్యార్థులకు నేడు ప్రారంభం కానున్న పదవ తరగతి బోర్డు ఎగ్జామ్స్ లో సత్ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. నిర్ణీత సమయంలో ఎలాంటి ఒత్తిడి, ఆందోళనలకు లోనవకుండా ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే శుభతరుణమిదని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులై విజయకేతనం ఎగురవేయాలన్నదే తమ అభిమతమని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి మెరుగైన ఫలితాల్ని సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, తల్లిదండ్రుల కలల్ని సాకారం చేయాలని వారు సూచించారు. ఎలాంటి ఒత్తిడీ, భయం లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయాలని విద్యార్థులకు వారు సూచించారు. మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. భయాన్ని వీడాలని, భయాన్ని వీడితే విజయాలు సొంతం అవుతాయని చెప్పారు. అనంతరం టెన్త్ విద్యార్థులకు చెనమోని రమేష్ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# టెన్త్ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

- పరీక్షల వేళ ఒత్తిడిని, భయాన్ని అధిగమించాలి
- ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే చక్కటి తరుణమిది
- టెన్త్ క్లాస్ విద్యార్థులకు తొండాపు రోహిణి సూచన



ఇబ్రహీంపట్నం, మార్చి 20 ( నగరనిజం ) : పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో అత్యున్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ తొండాపు రోహిణి ఆకాంక్షించారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ... విద్యార్థి జీవితంలో పదవ తరగతి తొలిమెట్టు లాంటిదని అన్నారు. విద్యార్థులకు నేడు ప్రారంభం కానున్న పదవ తరగతి బోర్డు ఎగ్జామ్స్ లో సత్ఫలితాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. నిర్ణీత సమయంలో ఎలాంటి ఒత్తిడి, ఆందోళనలకు లోనవకుండా ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే శుభతరుణమిదని ఆమె అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులై విజయకేతనం ఎగురవేయాలన్నదే తమ అభిమతమని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి మెరుగైన ఫలితాల్ని సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, తల్లిదండ్రుల కలల్ని సాకారం చేయాలని వారు సూచించారు. ఎలాంటి ఒత్తిడీ, భయం లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయాలని విద్యార్థులకు వారు సూచించారు. మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. భయాన్ని వీడాలని, భయాన్ని వీడితే విజయాలు సొంతం అవుతాయని చెప్పారు. అనంతరం టెన్త్ విద్యార్థులకు తొండాపు రోహిణి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

# చీమల రామకృష్ణ యాదవ్‌కు ఘన సన్మానం



ఇబ్రహీంపట్నం, మార్చి 20 ( నగరనిజం ) : జాతీయ యాదవ హక్కుల పోరాట సంఘం మీడియా కన్వీనర్ గా నియమితులైన సీనియర్ జర్నలిస్టు చీమల రామకృష్ణ యాదవ్ కు అభినందనలు వెల్లువెత్తాయి. గురువారం ఇబ్రహీంపట్నం సమీపంలోని సీతారాంపేట్ జర్నలిస్టుల కాలనీలో ఆయనను తోటి జర్నలిస్టులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేకే కట్ చేసి అభినందనలు తెలియజేశారు. ఇబ్రహీంపట్నం ప్రాంతానికి చెందిన వ్యక్తికి యాదవ హక్కుల పోరాట సంఘానికి మీడియా కన్వీనర్ గా నియమితులు కావడం హర్షణీయమని పలువురు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. జర్నలిస్టుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన చీమల రామకృష్ణ యాదవ్ కు అరుదైన గౌరవం దక్కిందని పలువురు జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. యాదవుల హక్కుల కోసం, జర్నలిస్టుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తానని చీమల రామకృష్ణ యాదవ్ తెలిపారు. సన్మానించిన పలువురు జర్నలిస్టులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన వారిలో పలువురు జర్నలిస్టులు ఉన్నారు.

ది

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# టెన్త్ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

- పరీక్షల వేళ ఒత్తిడిని, భయాన్ని అధిగమించాలి
- ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే చక్కటి తరుణమిది
- టెన్త్ క్లాస్ విద్యార్థులకు గుర్రం చంద్రశేకర్ రెడ్డి సూచన



ఇబ్రహీంపట్నం, మార్చి 20 ( నగరనిజం ) : పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో అత్యున్నత శ్రేణిలో ఉత్తీర్ణులు కావాలని తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు గుర్రం చంద్రశేకర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... విద్యార్థి జీవితంలో పదవ తరగతి తొలిమెట్టు లాంటిదని అన్నారు. విద్యార్థులకు నేడు ప్రారంభం కానున్న పదవ తరగతి బోర్డు ఎగ్జామ్స్ లో సత్ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. నిర్ణీత సమయంలో ఎలాంటి ఒత్తిడి, ఆందోళనలకు లోనవకుండా ప్రశాంత చిత్తంతో పరీక్షలు రాయాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే శుభతరుణమిదని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులై విజయకేతనం ఎగురవేయాలన్నదే తమ అభిమతమని వారు తెలిపారు. ప్రతి విద్యార్థి మెరుగైన ఫలితాల్ని సాధించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, తల్లిదండ్రుల కలల్ని సాకారం చేయాలని వారు సూచించారు. ఎలాంటి ఒత్తిడీ, భయం లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయాలని విద్యార్థులకు వారు సూచించారు. మానసిక ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. భయాన్ని వీడాలని, భయాన్ని వీడితే విజయాలు సొంతం అవుతాయని చెప్పారు. అనంతరం టెన్త్ క్లాస్ విద్యార్థులకు గుర్రం చంద్రశేకర్ రెడ్డి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

NN NEWS
నగర నిజం

NN
NEWS
నగరనిజం